# రైతు రుణమాఫీ పథకం పక్కాగా అమలు జరుగుతుంది

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం పక్కాగా అమలవుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు.



16 పేజీలో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 25, జూలై 2024 | 16 పేజీలు


## ఇంటింటి జ్వర సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

చెల్పూర్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ



16 పేజీలో









# అంగన్వాడీ కేంద్రాలల్లో..... అమ్మ మాట అంగన్వాడీ బాట





**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** బుధవారం ములుగు మండలం జంగాలపల్లిలోని గోవిందచావుపేట మండలం

జంగాల పల్లిలోని గోవిందరావుపేట మండలం చాల్వాయి హాస్టల్ గడ్డలోని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేసి పెయింటింగ్ జరుగుతున్న సరళిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించి పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా గీస్తున్న ఈచిత్రాల పెయింటింగ్ నాణ్యంగా, ఆకర్షణీయంగా వచ్చేలా చూసుకోవాలని సంబంధిత అధి కారులను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన విద్యా కేంద్రాలుగా అంగన్వాడీను తీర్చిదిద్దే లక్ష్యంతో ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యకు అంగ న్వాడీల ద్వారా అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగు తుందని అన్నారు. అందులో భాగంగానే పూరవ ప్రాథమిక విద్యను పిల్లలకు అందించేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ముందుగానే శిక్షణను పూర్తిచేయడం జరిగిందని అన్నారు. అదేక్రమంలో జిల్లాలోని

వివరాలు 2 లో..



# లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

*మహబూబాబాద్,ప్రభాతవార్త*

లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు

16 పేజీలో

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్





















# అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట-అంగన్‌వాడీ బాట

**మొదటి పేజీ తరువాయి**

వేయించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో జిల్లాలో48 అంగన్వాడీ కేంద్రాలలో పిక్టోరల్ పెయింటింగ్స్ వేస్తున్నట్లు తెలిపారు. చదువు, ఆరోగ్యంతోపాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు, నూతన బోధన పద్దతులతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రతి అంశంలోనూ మెరుగుపడుతున్నాయని అన్నారు. ఓ వైపు అంగన్‌వాడీ కేంద్రాలను కొత్త విధానంలోకి తీసుకురావడంతో పాటు మరోవైపు అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మమాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు. జిల్లలో వినూత్నంగా



స్మార్ట్ వాల్ పెయింటింగ్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలోనే ఎక్కువ చిత్రాలు పెయింటింగ్ చేయించి త్వరితగతి ఈ పెయింటింగ్ కార్యక్రమాలను



పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో సుందరీకరణ పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండున్నరేళ్ల వయసు నుంచి ఐదేళ్ళ పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని జిల్లా కలెక్టర్ దివార్ టిఎస్ అన్నారు. అమ్మమాట అంగన్వాడీ బాటలో భాగంగా రాబోతున్న ఈ అంగన్వాడీ కేంద్రాల్లో మన జిల్లా అన్నీ అంశాల్లో ముందంజలో ఉండేలా జిల్లా స్థాయి అధికారుల దగ్గరనుండి అంగన్వాడీ టీచర్ వరకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా సిడి పిఓ స్వాతి, కాంట్రాక్టర్ విజయరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంక్‌ను సందర్శించిన కలెక్టర్

*దేవరుప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీలో భాగంగా దేవరుప్పుల మండలం సింగరాజుపలిలన గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంక్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా బుధవారం సందర్శించి పరిశీలించి రైతు రుణమాఫీ పై ఆరాతీశారు. సాంకేతిక లోపం వలన రెండురోజుల నుంచి రైతులకు రుణాలు ఇవ్వడం ఆగిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయమై బ్యాంక్ మేనేజర్ కత్తి శ్రీనివాస్‌ను కలెక్టర్ వివరణ కోరగా సమస్యను పరిష్కరిస్తామని బ్యాంక్ మేనేజర్ కలెక్టర్‌కు తెలియచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రుణమాఫీ సొమ్మును లక్షలోపు ఉన్న అర్హులైన రైతుల ఖాతాల్లోకి జమచేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. రుణమాఫీలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెతినతన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన విధంగా అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందవద్దని బ్యాంకుల్లోని రైతులకు కలెక్టర్‌స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీపీవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, డీడబ్ల్యూఓ జయంతి, ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్.లత, తహసీల్దార్ వినయలత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోట్లవిలువ చేసే ప్రభుత్వ భూములు ఏమాయే

**కబ్జాదారుల కోరల్లో దేశాయిపేట సీలింగ్ భూములు**

**దశాబ్ధమంతా సర్వేల పేరుతో కాలయాపన**

**గందరగోళంగా సర్వే నివేదికలు**

**సర్వేలో సీలింగ్ అని తేలినా కూల్చలేదెందుకో**

**కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు**

**ఎమ్మార్వో, ఆర్ఐ మధ్య విభేదాలకు కారణాలేంటో?**


**న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకుంటున్న బాధితులు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలోని 13వ డివిజన్‌లో ఉన్న దేశాయిపేటలో 306, 307, 308 సర్వే నెంబర్‌లో గల అత్యంత విలువైన సీలింగ్ భూములను కొంతమంది పెద్దమనుషులు స్థానిక నాయకులతో కుమ్మక్కై రాజకీయ పలుకుబడితో అధికారులకు కాసుల ఆశ చూపించి కొందరు దళారులు ప్రభుత్వ అనుమతి లేకుండా కోట్ల విలువ చేసే సీలింగ్ భూములను దర్జాగా కబ్జా చేశారు. వాటికి పొంతన లేని దస్త్రాలను సృష్టించి ప్రభుత్వం నుంచి సీలింగ్ అనుమతి లేకున్నా పొందామని దస్త్రాలను చూపెడుతూ కొన్ని ఏండ్లుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో



వార్త పత్రికలో దేశాయిపేట సీలింగ్ భూమి కబ్జాలపై అనేక కథనాలు వచ్చాయి. దశాబ్ద కాలంగా కొంతమంది దేశాయిపేటకు చెందిన మాదిగ సంఘం నాయకులు, స్థానికులు, ప్రజా సంఘాలు, కలెక్టర్ కార్యాలయం, ఆర్‌డిఓ, ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కబ్జాలపై ఆర్జీలు ఇస్తున్నామని అన్నారు. మళ్లీ ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ కబ్జాలపై కొంతమంది దేశాయిపేట మాదిగి సంఘం ముఖ్య నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఆర్జీ ఇచ్చామ ని తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే తహసీల్దార్ ఇక్బాల్‌కు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మార్వో వెంటనే రెవెన్యూ అధికారి జలపతి ఆధ్వర్యంలో సర్వేయర్‌తో



కలిసి దేశాయిపేటలోని ప్రభుత్వానికి చెందిన సీలింగ్ భూముల్లో సర్వే చేపట్టారు. ప్రభుత్వ సర్వేయర్‌తో కలిసి నిర్వహించిన ఈ సర్వేలో ప్రభుత్వానికి చెందిన అత్యంత విలువైన సీలింగ్ భూమిని గుర్తించడం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. ఈ భూమిని గతంలో ఓ ఇద్దరు బడాబాబులు పొంతన లేని పత్రాలతో దర్జాగా కబ్జా చేసి కొందరికి అమ్మారని అందులో సుమారు వెయ్యి గజాల స్థలాన్ని వరంగల్ నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్ రమణ కుమార్‌కు వారు అమ్మడం జరిగిందని, ఆయన ఇటీవల ఆ కబ్జా స్థలంలో అక్రమంగా ప్రహారీ గోడ నిర్మిస్తుండగా కొంతమంది స్థానికులు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అందుకు ఎమ్మార్వో సూచనల మేరకు ఆ స్థలంలో జరుగుతున్న నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించారే తప్ప ఆ నిర్మాణాన్ని ఆపలేదు సరికదా తొలగించడంలో కూడా అధికారి జాప్యం చేస్తున్నారు ఎందుకో..?

**తొలగించకపోవడంలో అంతర్యం ఏమిటీ..?**

దేశాయిపేట సికెఎం కళాశాల నుంచి ఏనుమాముల వైపు వెళ్లే



ప్రధాన రహదారికి అనుకుని ఉన్న 306, 307 సర్వేలో ప్రభుత్వానికి చెందిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూమి ప్రభుత్వ సర్వేయర్ పనితనంతో ఒకసారి ప్రయివేటు భూమి అని అదే భూమి మళ్లీ సీలింగ్ భూమి అని సర్వేలు గందరగోళం సృష్టిస్తున్నాయి. చివరకు సీలింగ్ భూమి అని తేలినా అందులో అక్రమ ప్రహారీ నిర్మాణాలను గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆ నిర్మాణాలు తొలగించడంలో ఉదాసీనంగా వ్యవహరించడంపై స్థానికంగా తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అత్యంత విలువైన సీలింగ్ భూమిలో ప్రహారీ నిర్మాణం ప్రారంభ దశలోనే అధికారులు గుర్తించారు. రెవెన్యూ అధికారులు సీలింగ్ భూమిలో నిర్మాణాన్ని ఆపేయాలని చెప్పినప్పటికీ అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా వారి మాటలు పెడచెవిన పెట్టిన కబ్జాదారు యదేచ్చగా ప్రహారీ గోడ నిర్మాణం పూర్తి చేశాడు.

ఈ అంశంపై ఎమ్మార్వో.. ఆర్‌ఐని మధ్య విభేదాలా..?

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దేశాయిపేట 306, 307 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూముల్లో ఎంత వరకు సీలింగ్ భూములు ఉన్నాయో అలాగే గత ప్రభుత్వాల్లో ఎస్సీలకు, వికలాంగులకు కేటాయించిన



భూమి ఎంత అని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్, ఆర్‌ఐలకు ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో ప్రభుత్వ సర్వేయర్‌తో కలిసి సర్వే నిర్వహించి ప్రభుత్వ సీలింగ్ భూములను గుర్తించడం జరిగిందని ఆర్‌ఐ జలపతి స్థానికులకు తెలపడంతో పాటు నివేదికను కూడా అధికారికి సమర్పించినట్టు సమాచారం. ఈ విషయంపై సదరు ఉద్యోగి ఆర్‌ఐ జలపతిపై ఎమ్మార్వో చిరాకు పడ్డారని, వారి మధ్య విభేదాలు కూడా తలెత్తాయని ఎమ్మార్వో కార్యాలయంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అంతేకాకుండా ఆర్‌ఐని తప్పించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఈ కారణాలతో ప్రస్తుతం ఆర్‌ఐ విధులకు దూరంగా సెలవులో ఉన్నట్టు తెలుస్తోంది.

**న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకుంటున్న ప్రజా సంఘాలు**

దశాబ్ద కాలంగా సర్వేల పేరుతో అధికారులు కాలయాపన చేసి కోట్ల విలువ గల ప్రభుత్వ భూములను కొంతమంది రాజకీయ ఒత్తిళ్ల వల్ల కొందరు అధికారులు దళారులకు కట్టబెట్టారని ఈ కబ్జాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు అప్పగించే దిశగా అడుగులు వేసి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ప్రజా సంఘాలతో పాటు మాదిగ సంఘం నాయకులు, బిఎస్‌పి వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను అనిల్‌కుమార్ వేడుకుంటున్నారు.

# మెరుగైన సమాజం కోసం పోరాటాలు చేయాలి

*గంగారం, జూలై 24, ప్రభాతవార్త*



అమరుడు రాయల చంద్రశేఖర్ పోరాట స్ఫూర్తితో మెరుగైన సమాజం కొరకు ఉద్యమించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మండలంలోని కొడిసెలమిట్ట, పందెం, గంగారం గ్రామాలలో బుధవారం రాయల చంద్రశేఖర్ సంతాప సభలు నిర్వహించారు. ఈ సభల్లో పాల్గొన్న చంద్రన్న మాట్లాడుతూ చంద్రశేఖర్ దాదాపు తన జీవితకాలమంతా ప్రజాపోరాటాలకే త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీగ ూడాల్లో, కొండరెడ్ల ఇళ్లల్లో, గిరిజన, దళిత, బడుగు వర్గాల కుటుంబాలలో సభ్యుడిగా ఉన్నాడన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలు పేదరికంతో ఆకలిచావులకు గురవుతున్నారని, విషజ్వరాలు ప్రబలి వైద్యం అందక మరణిస్తున్నారని అన్నారు. ఎజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకు చేసిన పోరాటాల్లో అనేకమంది అమరులయ్యారన్నారు. అందులో రాయల చంద్రశేఖర్ ఒకరన్నారు. దేశవ్యాప్తంగా రైతు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని జరుగుతున్న కిసాన్ యంయుక్త మోర్చా పోరాటంలో చంద్రశేఖర్ ఆలిండియా కో కన్వీనర్‌గా పని చేస్తున్నాడన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాడుతున్న సమయంలో చంద్రశేఖర్ అకాల మరణం తీరని లోటన్నారు. ఈ సంతాప సభల్లో సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్, ఈక భిక్షం, కురసం రంగయ్య, జోగ రాములు, సురేష్, నాగేశ్వర్‌రావు, వీరస్వామి, లక్ష్మణ్, మురళి, శ్రీను, సతీష్, సురేష్ పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఎంపిఓగా భాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ

*గూడూరు, జూలై 24, ప్రభాతవార్త*



మండల పంచాయతి అధికారిగా ఎ సత్యనారాయణ బుధవారం భాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఇక్కడ ఎంపిఓగా విధులు నిర్వహించిన చంద్ర మోహన్ తన రెగ్యులర్ మండ లమైన బయ్యారం మండలానికి వెళ్లారు . కాగా ఆ స్థానంలో కొత్తగూడ మండల పరిషత్ నుండి బదిలీపై వచ్చిన సత్యనారాయణ బుధవారం విధుల్లో చేరారు.

# జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీజేపీ పార్టీ నాయకులు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో జేఎస్ఆర్(జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి) జన్మదిన వేడుకలు బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, నాయకులు అడేపు శ్రీవర్ధన్, మాజీ సర్పంచ్ బూర్గుల రామారావు, జనగాని కిష్టయ్య, ముస్కే వెంకటేష్, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, అరెపల్లి వినోద్, కొమ్మిడి నిరంజర్ రెడ్డి, భాస్కర్ రావు, సామల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కంఏద్రంలో మాజీ ఐటి పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, నాయకులు యేల్తూరీ స్వామి, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ జన్మదిన వేడుకలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



కేటార్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ హాజరై కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో గట్ల నర్సంగాపూర్ సర్పంచ్ సల్వాల తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గద్ద కుమారస్వామి, మాజీ సమ్మక్క సారక్క ఛైర్మన్ మాడుగుల అశోక్, మండల బీఆర్ఎస్ యువజన పార్టీ ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజు, గుడికందుల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై సవతి ప్రేమ చూపిన బీజేపీ

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై సవతి ప్రేమ చూపించిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో హామీలిచ్చి బీజేపీ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని అగ్రహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, గద్ద కుమారస్వామి, తదితర బీఆర్ఎసన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరులో కెటిఆర్ జన్మదిన వేడుక

*గూడూరు, జూలై 24, ప్రభాతవార్త*



బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో పార్టీ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నూకల సురేందర్, ఆరె వీరన్న, బోడ కిషన్, రహీం, చీదురు వెంకన్న, ఎదునూరి వెంకన్న, బోడ ఎల్లయ్య, నాగరాజు, నూకల అశోక్, దామెర స్టాలిన్, సంపంగి రాములు, విజయ్‌కుమార్, మైదం రాజు, బొంత రాములు, జాను తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రిన్సిపాల్‌గా హేమంత్‌నాయక్

*గూడూరు, జూలై 24, ప్రభాతవార్త*



మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌గా హేమంత్‌నాయక్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ప్రిన్సిపాల్‌గా పని చేసిన ముత్తయ్య బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన హేమంత్‌నాయక్ బుధవారం విధుల్లో చేరారు.

# జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో జెఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల బీజేపీ కార్యకర్తలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జొన్నపరెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలకు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత ముఖ్యఅతిధిగా హాజరై కేక్ కట్ చేసారు. సాయి తేజ, దొంగల వేణు, శనిగరం ఐలయ్య, అరుణ్ కుమార్, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



# మొక్కలతోనే మానవ మనుగడ

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-కాటారం పోలీసుల ఆధ్వర్యంలో వన మహోత్సవం**

**-మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన పోలీసులు**




*కాటారం, జూలై 24, ప్రభాతవార్త*

మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాటారం మండల కేంద్రంలో కాటారం పోలీసుల ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జునా రావు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడుపై ఉందన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. కాలుష్యం వల్ల అనేక శ్వాసకోశ వ్యాధుల భారినపడి అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలుష్యం వల్ల అనేక శ్వాసకోస వ్యాధుల భారినపడి అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలుష్య నివారణతోనే సంపూర్ణ ఆరోగ్య అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్, సివిల్ పోలీసులు,సీఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*మొగుళ్ళపల్లి, జూలై 24, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్ఎస్ పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు,మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుల చదువు అన్నరెడ్డి, మాజీ సర్పంచుల నేనకంటే ప్రభాకర్ రెడ్డి, సూర్‌నేని రవీందర్‌రావు, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, దేవుని కుమార్, నేర్పటివ శ్రీనివాస్, జన్నే రాజు, మహమ్మద్ తాజుద్దీన్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అలుగువాగును పరిశీలించిన డిఎల్‌పిఓ వీరభద్రయ్య

*కాటారం, జూలై 24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అలుగువాగును డిఎల్పిఓ వీరభద్రయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోలెవెల్ కాజ్వేలలో వాగులు ఉప్పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయని దీంతో ప్రయాణికులు రోడ్లు దాటవద్దని సూచించారు. అలాగే వరద ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పచ్చటి మొక్కలతోనే భవిష్యత్తు తరాలకు భరోసా

**-వన మహోత్సవ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఎస్పిగారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ...పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే అని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వనముహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుడాలని, ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్దేశిత మొక్కలు నాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత న్యాయం కల్పిస్తాం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు నిశీధర్ రెడ్డి**

*కాటారం, జూలై 24, ప్రభాతవార్త*



కాటారం మండలంలో ఉన్న ప్రజా సమస్యల పై పోరాడి, ప్రజలకి భరోసా కల్పించాలని నాయకులకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశీధర్‌రెడ్డి తెలిపారు. కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి స్థానికసంస్థల్లో సత్తా చాటాలని అన్నారు. రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బీజేపి మండల కార్యవర్గ సమావేశం అధ్యక్షులు బండం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ...మండలంలో ఉన్న సమస్యలపై పోరాడి, ప్రజలకు భరోసా కల్పించాలని, కాంగ్రెస్ జుట హామీలు కాని హామీలు ప్రజలకు వివరించాలని, పోడుభూముల సమస్య పై పోరాటం చేయాలని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ పూర్తి చేసే దాకా విరామం లేకుండా పోరాడి ఈ ప్రాంతంలో రైతుల సమస్య తీర్చాలన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్ట వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు అంటే ఎందుకు ఇంత కక్ష

**-తెలంగాణ రాష్ట్రంపై ఎప్పుడూ విషం జిమ్ముతున్న ప్రధాని మోడి.....!**

**-ప్రధాని అన్ని రాష్ట్రాలక లేక కొన్ని రాష్ట్రాలక....?**

**-ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్**

*కాటారం, జూలై 24, ప్రభాతవార్త*



ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ...కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి మొండి చేయి చూపారని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలంగాణకు మొండి చేయి చూపారని, మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి లేక కొన్ని రాష్ట్రాలకేనా అని ప్రశ్నించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు కొన్ని రాష్ట్రాల సీఎంలకు భయపడి ఆ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రా ప్రజలు బిజెపి పార్టీకి 8 ఎంపీ సీట్లు ఇవ్వగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ పేరు పలకకపోవడం, చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు స్వదేశి మరియు విదేశి సంస్థల కోసం కార్పోరేట్ పన్నులు బారీగా తగ్గించబడ్డాయని. అయితే, వ్యవసాయ ఉత్పత్తులకు ఎంఎస్పి యొక్క చట్టపరమైన హామీ ఇప్పటికి సుదూర కలగానే మిగిలిందని వాపోయారు. రక్షణ రంగానికి 4,53, 773 కోట్లు కేటాయించగా, వ్యవసాయ మరియు విద్యా రంగానికి వరుసగా 1,51,851 కోట్లు మరియు 1,25,638 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే కొత్త ఉపాధి నైపుణ్య పథకం గురించిన వాగ్దానాలు ఇప్పటికే ఉన్న స్కిల్ ఇండియా విఫలమైనట్లు చూపుతున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల సృష్టి మోడి హామీ ఇప్పటికి అబద్దాల మాటలు జుమ్లాగానే మిగిలిపోయిందని వారు ఆరోపించారు. ప్రభుత్వ రంగాలు మరియు పబ్లిక్ సెక్టార్‌లలో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావించలేదన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్‌లో రైల్వే భద్రత గురించి ప్రస్తావించలేదన్నారు. మొత్తానికి ఈ బడ్జెట యువత, విద్యార్థి వ్యతిరేకం, ప్రజావ్యతిరేకమైనది మరియు కేవలం భాజపా కార్పొరేట్ మాస్టర్లరకు మాత్రమే ఉపయోగపడుతుందని పీక కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు నాయకపోడు సేవా సంఘం జిల్లా నాయకులు దయ్యం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హాస్టల్ సమస్యలపై స్పందించిన కలెక్టర్

పర్వతగిరి, జులై 24, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ గత ఎనిమిది రోజుల కిందట భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని కలెక్టర్‌కి జిరాక్స్ లతో సహా వివరించడం జరిగిందన్నారు.విద్యార్థులకు బాత్రూంలు సరిగా లేక కరెంటు వైర్లతో గోడలను తాకి విద్యార్థులు కరెంటు షాక్ కొడుతుందని వార్డెన్‌కు చెప్పినప్పటికీ వార్డెన్ సుదాకర్ స్పందించకపోవడంతో కలెక్టర్‌కి వివరించడంతో వెంటనే స్పందించి విద్యార్థులను సందర్శించి వారితో మాట్లాడి వాస్తవాలను తెలుసుకొని విద్యార్థులను వెంటనే మరొక భవనంలోకి తరలించాలని సూచించారు.కావున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ తరపున కలెక్టర్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## జేఎన్ఎస్ స్టేడియాన్ని సందర్శించిన సాట్ డైరెక్టర్

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియాన్ని (జేఎన్ఎస్) రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్) డైరెక్టర్ కే.లక్ష్మీ, ఐఏఎస్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా హనుమకొండ డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన సింథటిక్ ట్రాక్‌ను పరిశీలించారు.అనంతరం సాట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్లో మౌలిక వసతుల గురించి డివైఎస్ఓ అశోక్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.హైదరాబాద్ తర్వాత హనుమకొండలో అతిపెద్ద స్టేడియం ఉందని,ఎక్స్పీరియన్స్ కోచ్‌లు కూడా ఉన్నారని తెలిపారు .హనుమకొండలో అత్యధికమైన క్రీడ వసతుల ఏర్పాటు కోసం రూ.14కోట్లతో ప్రపోజల్స్ పంపించామని వివరించారు.అంతకు ముందు సాట్ డైరెక్టర్ కొర లక్ష్మి ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కోచ్‌లు, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

పరకాల, జులై 24, ప్రభాతవార్త



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పరకాల మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ కోరారు. ఇంటింటికి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. చిన్నదేమే కదా ఈగలే కదా అని లైట్ తీసుకుంటే పెద్ద పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, లేదంటే కలరా, టైఫాయిడ్, మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్, చికెన్‌గునియా, డెంగ్యూ సోకే ప్రమాదం ఉందన్నారు. జాగ్రత్తగా ఉండాలని లేదంటే ప్రాణానికి ముప్పు అని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఇంటి పరిసరాల్లో నీల్లు నిలువ లేకుండా మురుగునీటి కాలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే విషజ్వరాలు రాకుండా ఉంటుందన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో యూనివర్శిటీకి అధిక నిధులు కేటాయించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జులై 24 ప్రభాతవార్త :



విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జనరల్‌సెక్రటరీ డా.శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ హరిశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి సక్రమంగా కేటాయించలేదని, అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ రూ.1500కోట్లు కేటాయించాలని, ప్రగతి పద్దు కింద మరో 2వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే కేయూకు 170కోట్ల రూపాయలు బ్లాక్ గ్రాండ్ ఇవ్వాలని, ప్రగతి పద్దుకింద మరో 400కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే యూనివర్సిటీకి కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో డా.దామెర బిక్షపతి, డా.సదానందం, డా.సంజీవ, డా.హరిశంకర్, డా.జోష్న, డా.దేవేంద్రచారి, డా.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, జులై 24 ప్రభాతవార్త :



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సమస్యలపట్ల హాస్టల్ ప్రిన్సిపాల్ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు సహకారంతో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆ సమస్యలపై మానవతా దృక్పథంతో స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి హాస్టల్‌లోని ప్రధాన సమస్యలైన మోటారుపంపు, స్టార్టర్ తదితర వస్తువులను ఇంతకుముందే ఇప్పించడం జరిగిందన్నారు. కాగా, బుధవారం మరికొన్ని సమస్యలపట్ల స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి హాస్టల్‌ను సందర్శించి ఆర్వో వాటర్‌ప్లాంట్ మరమ్మతు, ఫర్నీచర్‌తోపాటు ట్రైల్స్ వేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సందర్శన అనంతరం హాస్టల్ విద్యార్థినిలతో కలిసి శ్రీనివాస్‌రెడ్డి భోజనం చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డిని హాస్టల్ ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు ఘనంగా సన్మానించారు.

## దివ్యాంగులను కించపరిచిన ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

పరకాల, జులై 24, ప్రభాతవార్త

వికలాంగులను కించపరిచే విధంగా ఎక్స్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన ఐఎఎస్ అధికారి స్మితసభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్పిడి యాక్టు 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సర్వీసుల్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలి అని సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌లో ప్రశ్నించడం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనం. ఇది అహంకార చర్య, ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయనే విషయం సివిల్స్ ర్యాంకర్ సీనియర్ ఐఏఎస్ అధికారి తెలియకపోవడం సిగ్గుచేటు. ఆమె ఈ విషయం త్వరగా తెలుసుకోవాలని, ప్రతిభ ఎవరి సొత్తు కాదని గుర్తు చేసుకొని తక్షణం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.




## అప్రమత్తతో డ్రైవింగ్ ప్రమాదాలు నివారించవచ్చు

### -డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి జి.వేణుగోపాల్

ప్రభాతవార్త- బాలసముద్రం:



డ్రైవర్లు అప్రమత్తతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు నివారించవచ్చునని హనుమకొండ డిస్టిక్ ట్రాన్స్‌పోర్టు అధికారి జి.వేణుగోపాల్ అన్నారు. ఈ నెల 24 నుండి 30 వరకు నిర్వహిస్తున్న ప్రమాద రహిత వారోత్స వాల సందర్భంగా హనుమకొండ ఆర్టీసి డిపో మేనేజర్ భూక్యా ధరమ్‌సింగ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమకొండ డిపోలో బుధవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనం నడపాలని తెలిపారు. డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో రోడ్డు సంకేతాలతో పాటు ఎదుటి వాహన కదలికలను కూడా గుర్తించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. హనుమకొండ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.కిషోర్‌బాబు, హనుమకొండ ఆర్టీసి డిపో ట్రాఫిక్ సూపర్వైజర్ నజియా సుల్తానా, మెకానికల్ సూపర్వైజర్ వి.చంద్రశేఖర్, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఊర చెరువు కట్ట మరమ్మత్తు పనులను పరిశీలించిన కలెక్టర్

పర్వతగిరి, జులై 24, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ ఊర చెరువు కట్ట మరమ్మత్తు పనులను బుధవారం కలెక్టర్ పరిశీలించి పూర్తి చేయుటకై సూచనలు ఇవ్వనైనది మరియు పర్వతగిరి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ బిల్డింగ్ స్లాబ్ ఇబ్బందిగా ఉన్నందున వారిని వేరే ప్రాంతానికి మార్చాలని అధికారులను ఆదేశించారు.సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను పరిశీలించి పిల్లలతో భోజనం మరియు వసతుల గురించి తెలుసుకున్నారు.రైతు వేదికను సందర్శించి రైతులతో రుణమాఫీ ఏ విధంగా జరుగుతుందో రైతులతో మాట్లాడి తెలుసుకుని ఏవోకి సూచనలు ఇచ్చారు.

## ఆర్ట్స్‌కళాశాలలో కేంద్ర బడ్జెట్‌పై చర్చ

ఎడ్యుకేషన్ కేయూ, జులై 24 ప్రభాతవార్త :

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2024–25 కేంద్ర వార్షిక బడ్జెట్‌పై ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో చర్చ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. దేశంలోని అన్నిరంగాల అభివృద్ధికి బడ్జెట్ రూపకల్పన ఉండాలని, పెట్టుబడులను ఆదాయ వనరులను సమతూకంలో చూసే విధంగా బడ్జెట్ రూపకల్పన ఉండన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం కేంద్రం నుంచి నిధులు ఎక్కువగా కేటాయించాలని, వచ్చిన నిధులను సక్రమంగా అభివృద్ధి సంక్షేమంకోసం ఖర్చు చేసే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, అర్థశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ శేషు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి, డాక్టర్ హరిశంకర్, డా.భిక్షపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదుపై ఉపాధ్యాయుల ఫోకస్

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు

ఉచిత భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం

ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మీదేవిపేట ఎల్ఎఫ్ఎల్ హెచ్.ఎం సూత్రాల రవి

**వెంకటాపూర్, జూలై 23, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పై ఉపాధ్యాయులు ఫోకస్ పెట్టారు. గత నెలలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జరుగడంతో పాఠశాలలోని నలుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో తిరిగి నలుగురు ఉపాధ్యాయులు బదిలీపై వచ్చారు. అందులో ఒకరు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కాగా మిగతా ముగ్గురు ఉపాధ్యాయులు ఎస్జీటీలు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంపై దృష్టి పెట్టారు. ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఓదెల వేణు గోపాల్, సాంబయ్యలు గ్రామంలోని బడికిరాని నిరుపేద పిల్లలను బడిలో చేర్పించడంపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో రెండు రోజులుగా బుడిగ జంగాల కాలనీ, గంగెద్దల గూడెం (మర్లగడ్డ) ఆవాస ప్రాంతాలపై దృష్టి పెట్టారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి వారికి చదువు విలువను తెలియజేశారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, వారికి



ఉచితంగా భోజనం, బ్రేక్ ఫాస్ట్, పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు అందజేసి ఉత్తమ విద్యా బోధన చేస్తామని ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి అన్నారు. దీనితో విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించి ఐదుగురు విద్యార్థులను పాఠశాలకు పంపించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులంతా నిరుపేదలని వారికి దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిల్స్, రబ్బర్లు, షార్ప్నర్లను రిటైర్డ్ పీజీ హెచ్.ఎం, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అందజేయనున్నారు.

# తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం



బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాంద్ పాషా

ములుగు, జూలై 23, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం విషం జిమ్ముతుందని, నరేంద్ర మోడీ దేశానికి అంతటికీ ప్రధాన మంత్రి అనే విషయం మరిచిపోవద్దని తెలిపారు. ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ నిధుల కేటాయింపు విషయంలో పట్టించుకోలేదని, వారు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రైబల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించలేదని ఆయన తెలిపారు. సింఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలను అమలు చేసి మాట నిలుపుకున్నారని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపి ఎంపీలు ఈటెల రాజేందర్, బండి సంజయ్, అరవింద్ లతో పాటు మిగతా ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కంబాల రవి, ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి , ఎండీ షకీల్, నల్లెల భరత్, ఎండీ. అప్సర్ పాషా, కొండెం రవీందర్, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

రాష్ట్రాభివృద్ధికి కృషి చేసిన నాయకుడు కేటిఆర్

ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్

ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు ఆదేశం మేరకు ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వహణ అధ్యక్షులు మాజీ మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మరియు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై కేక్ కటింగ్ చేసి పుట్టిన రోజు సంబురాలు చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన యువనాయకుడు కేటిఆర్ అని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఎంతగానో అభివృద్ధి చేసి, లక్షలాది మంది సాఫ్ట్ వేర్ ఇంజనీర్లకు ఉపాధి కల్పించిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఎంపీటీసీలు పోరిక విజయ రాం నాయక్, రమేష్ రెడ్డి, వేల్పూరి సత్యనారాయణ రావు, భూక్య జంపన్న నాయక్, బుల్లెట్ ఓదెలు, గద్దమీది భాస్కర్, కాసీం, కోగిల మహేశ్, ఐలన్న, మేరుగు సంతోష్, నగేష్, సురేందర్, వెంకటస్వామి, నేరేళ్ల శంకర్, సామెల్, కళ్యాణ్, గణేష్, చొక్కయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# రక్తదాత చిడెం సాయి ప్రకాశ్ సన్మానం

సాయి ప్రకాశ్‌ను సన్మానించడం నా అదృష్టం

సన్‌రైజ్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు

**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :** తన జీవితంలో వేలాది యూనిట్లు రక్తం దానం చేసి గవర్నర్ చే అవార్డులు పొంది, భారత రత్న పురస్కారం అందుకున్న రక్తదాత చిడెం సాయి ప్రకాశ్ ను ఎన్‌హెచ్ఆర్సీ తరపున ములుగు జిల్లా అధ్యక్షుడు, సన్ రైజ్ స్కూల్ కరస్పాండెంట్ పెట్టెం రాజు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెట్టెం రాజు మాట్లాడుతూ ఎన్నో సార్లు రక్త దానం చేసి వేలాది మందికి ప్రాణం పోసిన సాయి ప్రకాశ్‌ను అభినందించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.





## ములుగు వార్త

# విధుల్లో చేరిన ములుగు పీఆర్ డీఈ

**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :**



ములుగు పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్‌గా లింగారెడ్డి బుధవారం విధుల్లో చేరారు. గతంలో ములుగులో ఐదేళ్లు పనిచేసిన డీఈ భూక్య చంద్రూ నాయక్ పర్కాల డివిజనల్ ఇంజనీర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పర్కాలలో పనిచేసిన డీఈ లింగా రెడ్డి ములుగు డిఈగా బదిలీ కాగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన నూతన డీఈని ములుగు ఏఈ అజిత్, వెంకటాపూర్ పీఆర్ ఏఈలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ములుగు పీఆర్ ఏఈగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఏఈ అజిత్ హన్మకొండ క్వాలిటీ కంట్రోల్ విభాగానికి బదిలీ అయ్యారు.

# ములుగులో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో కేక్ కట్ చేసిన జంపన్న నాయక్





**ములుగు, జూలై 23, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ములుగులో ఘనంగా జరుపుకున్నారు. ములుగు జిల్లా ఆసుపత్రిలో జరిపిన వేడుకల్లో జంపన్న నాయక్ కేక్ కట్ చేసిన అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలకంగా వ్యవహరించిన కేటిఆర్ ఇటువంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగంలో కేటిఆర్ చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో భవిష్యత్తు ఉన్న రాష్ట్ర నాయకుడు కేటిఆర్ అని జంపన్న నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ నాజర్ ఖాన్, నాయకులు గుండారపు రాజు, రాజేందర్, రిటైర్డ్ ఆర్మీ అన్నారపు నాగార్జున, చంటి పాడియా, గణేష్, పవన్, వేణు, శ్రీకాంత్, మహేష్, సురేష్, కమలేష్, రవి, సూరిబాబు, వరుణ్ తేజ్, బాలు, వినాయక్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిశీలన

**చిన్నగూడూరు,జూలై24,ప్రభాతవార్త** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కాంట్రాక్టర్లతో కలిసి మండలకేంద్రంతో పాటు మండలంలోని జయ్యారం, గుండంరాజుపల్లి, పగిడిపల్లి గ్రామాల్లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించినట్లు తహశీల్దారు మహబూబ్‌అలీ తెలిపారు. పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయి, మిగిలిన పనులు ఎంతవరకు ఉన్నాయి అనే నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి రామారావు, ఆర్.ఐ వెంకన్న, కాంట్రాక్టర్‌లు ఉన్నారు.



# చినుకుపడితే రోడ్లన్నీ బురదమయమే ....!

ప్రజల ఇబ్బందులను పట్టించుకునే నాధులేరి ... ?

మరమ్మతులకు నోచుకోని ఏజెన్సీ రోడ్లు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

ఏనాడు గ్రామాలను సందర్శించిన దాఖలాల్లేవు

మేడారం, జూలై 24, ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లోని రోడ్లు వర్షం పడితే బురదమయంగా మారుతున్నాయి. గడిచిన వారం రోజులుగా ఎ డతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు చిత్తడిచిత్తడి గా మారాయి. రోడ్లు మరమ్మతుల లేకపోవడంతో రోడ్లపై పడిన గుంతల్లో వర్షపు నీరు నిలుస్తుంది. బురదమయమైన రోడ్లపైనే స్థానికులు నడిచి వెళ్లాల్సి వస్తుంది. రోడ్ల మరమ్మతు పనులను ఏనాడు చేపట్టిన దాఖలాల్లేవంటున్నారు. రోడ్లు బాగు చేస్తేనే ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజల ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ పరిధిలోని మారు మూల గ్రామాలను సబంధితశాఖ అధికారులు ఏనాడు సందర్శించిన దాఖలాల్లేవంటున్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల సభకు వచ్చి వెళ్లడమే తప్ప రోడ్ల అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. పైసలు వచ్చే పనులైతేనే సంబంధిత శాఖ అధికారులు గ్రామాలకు వస్తున్నారని, పైసలు రాని పనులైతే పట్టించుకోవడం మానేస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరైనప్పటికీ కూడా రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడం లేదంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఖరీఫ్ సాగుకు దుక్కులు దున్ని




నాటుకు సిద్ధం చేశారు. గ్రామాల్లోని కూలీలంతా పొలాల పనులకు బురదరోడ్ల వెంటే వెళ్తున్నారు. రోడ్లన్నీ బురదమయమైయ్యాయని పలు దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని దామరవాయి, కాటాపురం, నర్సాపురం, బయ్యక్క పేట, ఊరట్టం, వెంగళాపురం, గ్రామాలలో గల్లీ రోడ్లన్నీ వర్షపు నీరు నిలిచి అధ్వాన్నంగా మారాయి. కనీసం స్థానిక అధికారులైనా పట్టించుకొని రోడ్లపై పడిన గుంతల్లో మొరంపోసి స్థానికులు నడిచే విధంగా మరమ్మతు పనులు చేయించాలని కోరుతున్నారు. మారు మూల గ్రామాల రోడ్లపై ఎంపిడివో దృష్టి పెట్టి ఇప్పటికైనా పట్టించుకోవాలని ఏజెన్సీ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# జాతర ఆధాయంలో కొర్నిబెల్లి బుచ్చయ్య వాటాధనం ఏమైంది ..?

పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న ఎండోమెంట్ అధికారులు

హైకోర్టు తీర్పు పత్రాలను మేడారం, పూజారులకు అందజేసిన బుచ్చయ్య వారసులు

వాటా ధనం కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బుచ్చయ్య వారసుల డిమాండ్

**మేడారం, జూలై 24, ప్రభాతవార్త:** మేడారం జాతర ఆధాయంలో కొర్నిబెల్లి బుచ్చయ్య వారసులకు వాటా ధనం రావాలని పలు దఫాలుగా తెలిపినప్పటికీ ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని బుచ్చయ్య వారసులు ఆరోపిస్తున్నారు. 1963లో జరిగిన జాతర కమిటీ ఒప్పంద పత్రం మేరకు నాలుగు అణాల వాటా ధనం రావాలని ఒప్పంద పత్రాలలో పొందు పరిచిన అంశాలను పూజారుల ముందు పలు దఫాలుగా ఉంచామన్నారు. కొర్నిబెల్లి బుచ్చయ్య వారసుడు కొర్నిబెల్లి రాఘవరావు మాట్లాడుతూ 20 జాతరలుగా ఈ విషయాన్ని ఇటు సమ్మక్క పూజారులకు గానీ, అటు బయ్యకపేట చందా వంశస్థులకు కూడా ఈ విషయాన్ని తెలిపామన్నారు. ఎండోమెంట్ అధికారులకు కూడా తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో హై కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. హైకోర్టు తీర్పు వచ్చిన తరువాత ఆ పత్రాలను తీసుకెళ్లి సమ్మక్క, సారలమ్మ పగిడెద్దు రాజు, గోవింద రాజు పూజారులకు ఇచ్చామన్నారు. అయినప్పటికీ వాటాధనం చెల్లించేంది తాము కాదని, బయ్యక్క పేటకు చెందిన చందా వంశస్థులు



చందా రఘుపతిరావు తెలిపారు. ఈ విషయాన్ని ఎండోమెంట్ అధికారుల ద్వారా తెలుసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా, వాటా ధనాన్ని 1963 నుండి ఇప్పటి వరకు తేల్చకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మేడారం పూజారుల సంఘం దృష్టికి సైతం విషయాన్ని తీసుకెళ్లగా, గొడవలు వద్దని, సామరస్యంగా పరిష్కరించుకుందామని చెప్పినట్లు తెలిపారు. పోయిన జాతరలో కూడా ఈ విషయం ప్రస్తావించామని చెప్పినప్పటికీ కాలయాపన చేస్తూ ఈ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అప్పటి జాతర కమిటీ అధ్యక్షులు కొర్నిబెల్లి బుచ్చయ్య, మిగతా ఇద్దరు వ్యక్తులు ఒప్పందం కుదుర్చుకున్న విధంగా తమకు వచ్చే వాటా ధనాన్ని వెల్లడించాలని కోరారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీని వెంటనే అమలు చేయాలి

బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలి

బీజేపీ జిల్లా నాయకులు నరేష్

ఏటూర్‌నాగారం, జూలై 24, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఎన్నికల హామీని వెంటనే అమలు చేయాలని, బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని బీజేపీ జిల్లా నాయకులు భర్తపూరి నరేష్ అన్నారు. మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గాడిచర్ల శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని, ఎన్నికల హామీలో ఇచ్చిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, స్పెషల్ డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని మరియు రైతులకు వరి ధాన్యంపై రూ. 500 బోనస్, మహిళలకు రూ. 2500హామీ, విద్యార్థులకు స్కూటీ మరియు ఎ స్సీ, ఎస్టీ డిక్లరేషన్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి హామీలు నెరవేర్చలేదని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి అంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, రైతులకు కేంద్రం ప్రవేశపెట్టిన పసల్ భీమా పథకాన్ని తెలంగాణ అమలు చేయాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, యువ మోర్చా జిల్లా కార్యదర్శి వినుకోళ్ల చక్రవర్తి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి బాసాని సుగుణ, ఎల్లయ్య, గద్దల హరిబాబు, శ్రీనివాస్, రమేష్, పలక గంగ, పడిదల సమ్మయ్య, చంద్రారెడ్డి, రజని, ప్రకాష్, ప్రదీప్, రాధిక, సంధ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# యువత డ్రగ్స్‌కు అలవాటుపడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

డ్రగ్స్ నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలి సీఐ శ్రీనివాస్



**ఏటూర్‌నాగారం, జూలై 24, ప్రభాతవార్త:** యువత డ్రగ్స్‌కు అలవాటుపడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలి సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాలు, యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్‌లు పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడకాన్ని అరికట్టాల్సి న అవసరం ఉందని, డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కుకుండా కుటుంబాలు, దేశం, సమాజం మొత్తం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ వాడకుండా ఉండటమే కాకుండా, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు తమ వతు పాత్ర పోషించాలని సీఐ అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అ రికట్టడంలో కళాశాల విద్యార్థులు, యువత ముందు వరుసలో ఉండాలనే ఈ నేపథ్యంలో వివిధ అవగాహన కార్యక్రమాటు చేపట్టినట్లు సీఐ తెలిపారు. డ్రగ్స్ తీసుకున్నా, విక్రయించినా శిక్షలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యమ్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఏటూర్‌నాగారం, జూలై 24, ప్రభాతవార్త:



మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేటీఅఆర్ అని, ఐటి రంగంలో తెలంగాణను మేటిగా నిలిపిన దార్శనికుడని, తండ్రికి తగ్గ తనయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పిఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, మాజీ ఎంపిటిసి కుమ్మరి స్వప్న చంద్రబాబు, ఎంపిపి అంతటి విజయ, గండేపల్లి నర్సయ్య, దనపనేని కిరణ్, భట్టు రమేష్, ఖాజా పాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెల్లార్‌లో టీ టైం నిర్వహణ

**-సెల్లార్‌లో ఉండాల్సిన వాహనాలు రోడ్డుపైన**
**-తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**
**-నిబంధనలు పాటించని బిల్డింగ్ యజమాని**

*మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త*

రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న మహబూబాబాద్ జిల్లాకేంద్రంగా ఏర్పాటు కావడంతో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. ఈ సమస్య చాలదన్నట్లు పట్టణంలోని బిల్డింగ్ యజమానులు సెల్లార్‌లు ఏర్పాటు చేసుకొని అందులో కూడా గదులు నిర్మించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అద్దెకు ఇస్తున్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయ సమీపంలో ఉన్న బిల్డింగ్ యజమాని మొదటి ఫ్లోర్‌లో ఎస్‌బిఐ బ్యాంకుకు అద్దెకు ఇచ్చి మిగిలిన ఫ్లోర్‌లలో ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చారు. అయితే వీటన్నింటికి వాహనాలు నిలుపడానికి సెల్లార్ ఏర్పాటు చేశారు. కాని ఆ సెల్లార్‌లో కూడా ఒక గదిని ఏర్పాటు చేసి టీ టైంకు అద్దెకు ఇచ్చారు. దీంతో సెల్లార్‌లో ఉండాల్సిన వాహనాలన్ని రోడ్డుపై పెట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. బిల్డింగ్‌లో ఉన్న బ్యాంకుకు, ఇతర ప్రైవేట్ సంస్థలకు వచ్చే ఉద్యోగుల, ఖాతాదారుల వాహనాలు నిలుపడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే పెట్టడంతో అదికాస్తా ప్రధాన రహదారి కావడంతో వచ్చిపోయే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్డింగ్ యజమాని డబ్బులకు ఆశపడి వాహనాల పార్కింగ్‌కు ఉండాల్సిన సెల్లార్‌ను కూడా కిరాయికి ఇవ్వడం ఎంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకేంద్రానికి నడిబొడ్డున ఉండడంతో తహశీల్దారు కార్యాలయానికి వెళ్లాలన్నా, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలన్నా, కోర్టుకు వెళ్లాలన్నా తొర్రూరు బస్టాండ్‌కు వెళ్లాలన్నా ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం అనేక వాహనాలు ఆ దారి గుండా వెళ్లాల్సి ఉండడంతో వాహనదారులతో పాటు వృద్దులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.




అదేవిధంగా చుట్టూప్రక్కల పలు ఆసుపత్రులు ఉండడంతో ఆసుపత్రికి వచ్చే పెషంట్‌లు సైతం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రోడ్డుకు అడ్డంగా బిల్డింగ్‌కు ఎదురుగా ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు ఉండడంతో వారు ఆసుపత్రికి చేరుకునే లోపే ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఉన్న షాపులను తొలగించి వాహనాల పార్కింగ్‌కు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

**-మున్సిపల్ కమిషనర్ వివరణ:**

బిల్డింగ్ సెల్లార్‌లో గదులు కట్టుకోవడానికి తాము ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయోగించాలన్నారు. ఇప్పటి వరకు మా దృష్టికి రాలేదని తెలిపారు.

# పెద్దాసుపత్రి గేట్ మూసివేతలో మతలబు ఏమిటీ ?

**ఎంట్రీ, ఎగ్జిట్ ఒకటే కావడంతో రోగుల ఇబ్బందులు**
**మేయిన్ గేట్ మూసివేతపై సూపరిండెంట్ పాత్ర ఎంత?**
**రోగుల ఇబ్బందులు పట్టించుకోని ఆసుపత్రి సూపరిండెంట్**
**జిల్లా ఆసుపత్రి గేట్ మూసివేతపై పలువురి అనుమానాలు**
**ఆసుపత్రి టాయిలెట్స్‌లో రన్నింగ్ వాటర్ లేక కంపు వాసన**
**ఆసుపత్రి వ్యవహారం పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి**

*ములుగు, జూలై 23, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి వచ్చి పోయే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు నిర్మించిన ఎంట్రీ, ఎగ్జిట్ గేట్‌లలో ఓ అధికారి కారణంగా ఎంట్రీ మూసివేతకు గురైంది. జిల్లా ఆసుపత్రి ప్రవేశం గేటును మూడు నెలలు గా మూసి వేయడం జరిగింది. దీనితో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంట్రీ, ఎగ్జిట్ ఒకటే కావడంతో అనారోగ్యంతో వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన ఆసుపత్రి సూపరిండెంట్ వ్యవహారం పట్ల పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. రోగులు ఆసుపత్రికి వచ్చి పోయేందుకు ఆసుపత్రి నిర్మాణ సమయంలో ప్రధాన ప్రవేశ ద్వారం గుండా బయటకు, లోపలకు సజావుగా వెళ్లేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లు ఏర్పాటు చేశారు. అయితే ఆసుపత్రిలోకి ప్రవేశించే ఎంట్రీ ద్వారం గేటు మూసి వేశారు. వర్షా కాలం ప్రారంభం నుండి సీజనల్ వ్యాధులు అధికమవుతుండటం, ప్రమాదాల బారిన పడిన వారిని, గర్భిణీ స్త్రీలను ప్రసూతి కోసం ఆసుపత్రికి అంబులెన్స్‌ల తో పాటు వివిధ రకాల వాహనాలలో చికిత్స నిమిత్తం ములుగు ఆసుపత్రికి అధిక సంఖ్యలో వస్తున్నారు. ఎంట్రీ మూసి ఉండటం, ఎగ్జిట్ ద్వారం తెరిచి ఉంచడంతో ఒకటే మార్గం గుండా అంబులెన్స్‌లు, వివిధ రకాల వాహనాలు వస్తున్నాయి. దీనితో ఎదురెదురుగా వాహనాలు రావడంతో ఎమర్జెన్సీ పేషంట్లకు చికిత్స నిమిత్తం ఆసుపత్రిలోకి వచ్చే అంబులెన్స్‌లు, మిగతా వాహనాలు కొద్ది సేపు నిలిచి, ఎదురుగా వచ్చిన వాహనాలు పోయిన తర్వాతనే లోనికి వెళ్లాల్సి వస్తుంది. అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు ఒక్కొక్క నిమిషం ఎంతో విలువైనది కావడం, ఏ కొద్ది ఆలస్యం జరిగినా ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంటుంది. అలాగే ఎగ్జిట్ గేటు సమీపంలోనే ద్విచక్ర వాహనాలతో పాటు వివిధ రకాల వాహనాలు పార్కింగ్ చేసి గంటలు, గంటలు ఉన్నా పట్టించుకునే వారే లేరు. ఎక్కడపడితే అక్కడ పార్క్ చేసే వాహనాల



కారణంగా వచ్చి పోయే వాహనాలకు మరింత అంతరాయం ఏర్పడుతుంది. ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో వ్యవహరించాల్సిన ఆసుపత్రి సూపరిండెంట్ పట్టించుకోవడం లేదనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. గత కొద్ది నెలల క్రితం అత్యవసర చికిత్సకు వచ్చిన రోగి విషయంలో ఆయన వ్యవహారం పట్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రవిచందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తడం అప్పట్లో జిల్లా లోనే చర్చనీయాంశమైంది. ఇటీవల బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆసుపత్రిని సందర్శించి పారిశుద్ధ్య చర్యలపై పత్రికా ముఖంగా విమర్శించారు. అయినా జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ పనితీరు మారడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యం కోసం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికారి కొంత మందితో లాలూచి పడి వారితో కుమ్మక్కయి అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ములుగు జిల్లా ఆసుపత్రి ప్రధాన గేటు ముసివేయడం లో సూపరిండెంట్ పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో ఎక్కడ చూసిన గ్లూకోస్ బాటిల్స్‌కు చెందిన పెట్టెలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. వాటిని ఫార్మసీ స్టోర్ రూంలో ఉంచాల్సి ఉండగా పట్టించుకున్న పాపాన పోలేదు. అసుపత్రిలో మంచి నీటిని శుద్ధి చేసి రోగులకు అందించే వాటర్ ప్లాంట్ గదిలో ఓ మూలన చెత్తా చెదారంతో పాటు వెస్టర్న్ టాయిలెట్స్‌కు సంబంధించిన బేసిన్‌లు ఉండటంతో అపరిశుభ్రంగా ఉంది. ములుగు జిల్లా ఆసుపత్రి పై కలెక్టర్ దివాకర టి.ఎస్ దృష్టి పెట్టి ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

*దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త*

రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, నాచినపల్లి, తిమ్మంపేట, తొగర్రాయి, దుగ్గొండి గ్రామాల్లో బుదవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల ఎరువులను ఉండేవిధంగా చేయాలన్నారు. స్టాకు గదులను పరిశీలించారు. ఇంకా ఎరువు ఎంత అవసరం ఉంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, సీవోలు బిక్షపతి, సోమ ఓంకార్, రమేష్, సిబ్బంది, సుధాకర్, చొప్పరి రజిని కుమార్‌లు పాల్గొన్నారు.



## ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాలు సాధించాలి

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు**

*మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త*



రైతులు పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగు చేసి లక్ష్యాలు సాదించే దిశగా కృషిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై తొర్రూరు డివిజన్‌లోని హరిపిరాల ఆయిల్‌ఫామ్ నర్సరీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారన్నారు. వారి విజయగాథల స్ఫూర్తితో అర్హులైన రైతులను రిజిస్ట్రేషన్ చేసి ఆయిల్‌ఫామ్ సాగు పథకం అమలయ్యే విధంగా చూడాలని కోరారు. పంటమార్పిడి చేసి ఆయిల్‌ఫామ్ సాగుచేస్తూ అంతర పంటలు సాగుచేసి రైతులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, అధికారులు రాకేష్, అనిత, మురళిమోహన్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

*మొదటి పేజీ తరువాయి*



లింగనిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ధరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్లు, ఇమేజింగ్ సెంటర్లు ప్రభుత్వ నియమనిబందనల ప్రకారం కమిటీ సభ్యుల పరిశీలన తనిఖీ అనంతరం మంజూరు చేయాలన్నారు. ఆయా సెంటర్లలో అర్హత కలిగిన రేడియాలజిస్టులు, లేడి అటెండెన్స్, విశ్రాంతి ప్రదేశం, టాయిలెట్స్, త్రాగునీరు తదితర సౌకర్యాలు ప్రభుత్వం సూచించిన చెక్‌లిస్ట్ ప్రకారం ఉన్న తర్వాతనే అనుమతులు ఇవ్వా లన్నారు. పట్టణంలో ఉన్న 32స్కానింగ్ సెంటర్లను కమిటీ సభ్యులు తరు చుగా తనిఖీ నిర్వహిస్తూ ఓపి నమోదు వివరాలను తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, ఏజెన్సీలు అన్ని మండలాల్లో ప్రజలకు అవగాహన కలిగేవిధంగా కళాజాతుల ద్వారా పెయింటింగ్స్, వాల్ పోస్టర్‌లతో ప్రచారం నిర్వహించాలని అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించే విధంగా సంబందిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ సభ్యులు, వైద్యఆరోగ్య, పోలీస్, రెవెన్యూ శాఖలు స్కానింగ్‌సెంటర్లో నిర్వహణపై నిఘా పెట్టి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో, జిల్లా వైద్యాధికారి కళావతిబాయి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందు, ఆర్డీవోలు నర్సింహరావు, అలివేలు, పోలీస్, న్యాయ, వైద్య సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులు బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త*

అర్హులైన వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో బుదవారం నర్సంపేట డిపో ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వికలాంగుడు బస్‌పాస్‌లను తీసుకోవాలన్నారు. వికలాంగులు కన్సీజన్ బస్‌పాస్ కోసం సదరన్ సర్టిఫికెట్ ఆధార్‌కార్డు రెండు పాస్‌ఫోటోలను తీసుకొని రావాలన్నారు. వికలాంగులు ప్రతి ఒక్కరు ఈ బస్‌పాస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, బస్‌పాస్ ఇంచార్జి సముద్రాల రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిత భావంతోపని చేయాలి

### జిల్లా విద్యాశాఖఅధికారి వాసంతి

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 24, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని హన్మకొండ, వరంగల్ జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. బుధవారం అయినవోలు మండలం ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలను హనుమకొండ డి.ఈ.ఓ. వాసంతి అకస్మికంఆ తనిఖి చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విభిన్నంగా సమాజ భాగస్వామ్యంతో విజయ పథంలో దూసుకెళ్తున్న ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులు నమోదు ఎలా ఉంది? ఏకరూప దుస్తులు అందరికి అందాయా? ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు రాత పుస్తకాలు అందరి విద్యార్థులకు అందచేసారా? మధ్యాహ్నభోజనం మెనూ ప్రకారం పంపిణీ చేస్తున్నారా? ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నతి లక్ష్య ప్రోగ్రాముల ద్వారా విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు ఎంత మేరకు వృద్ధి చెందాయి? లాంటి విషయాలను ప్రధానోపాధ్యులు ప్రతాప్ రత్న కుమార్‌ని అడిగి తెలెసుకున్నారు. ఈవిద్యా సంవత్సరం కొత్తగా చేరిన 67 మంది విద్యార్థులతో కలిపి మొత్తం విద్యార్థుల సంఖ్య 520 కి చేరడంతో ఉపాధ్యాయులు అవసరం ఏమేరకు ఉండి, ఇంకా ఎంత మంది ఉపాధ్యాయులు అవసరం ఉన్నారు? గత సంవత్సరం ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? డిప్యూటేషన్‌పైన



ఏవరిని నియమించారు? తదితర విషయాలు తెలుసుకొని ప్రస్తుతానికి కావాల్సిన ఉపాధ్యాయును వెంటనే నియమిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన సంవత్సరాల్లో పదవ తరగతి నూరు శాతం ఫలితాలు సాధించడం ఎంఎంఎస్ లాంటి జాతీయ స్థాయి పరీక్షలో ఏడుగురు విద్యార్థులు అర్హత సాధించడం గొప్ప విషయం అని చెప్పారు. అందరూ ఎస్జీటి ఉపాధ్యాయులైనప్పటికీ 6 వ తరగతి నుండి 10వ తరగతుల వరకు ఉపాధ్యాయుల నిర్వహణ బాగుందని కొనియాడారు. ఇంకా బాగ కష్టపడి పాఠశాల ప్రతిష్టని పెంచుతూ ప్రభుత్వ పాఠశాలలపైన ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఈఓ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు

### నగర మేయర్ గుండు సుధారాణి

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త*

ఇందిర మహిళా క్యాంటిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా అధికారులతో ఇందిరమ్మ మహిళ శక్తి కార్యక్రమ అమలు ఏర్పాటుపై చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా మహిళలకు ఆర్థిక పపరిపుష్టిని కలిగించి వారిని ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్వయం సహాయక మహిళా బృందాలను ప్రోత్సహించి వారికి ఫుడ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు తద్వారా క్యాంటీన్ల ఏర్పాటును ప్రోత్సహించడం జరుగుతుందని ఇందులో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయం కాశీబుగ్గ కాజీపేట సర్కిల్ కార్యాలయాలతో కలిపి బల్దియా వ్యాప్తంగా 5 క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనను సిద్ధం చేయాలని అన్నారు. అదేవిధంగా తొలిదశలో భాగంగా సుమారు 30



ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటుకు సభ్యులకు సిఓలు అవగాహన కలిగించి వారిచే యూనిట్ల ఏర్పాటుకు చొరవ చూపడంతో పాటు ఎస్‌హెచ్‌జి సభ్యులకు ఉపాధి అందించడానికి వివిధ ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందించడానికి శాశ్వత కేంద్రం ఏర్పాటు చేయాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, సిఓలు సకినాల రమేష్, శ్రీలత, ఆలీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధికదిగుబడులు సాధించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు అధికంగా దిగుబడులు సాధించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. లింగాలఘణపురం మండలం వనపర్తి గ్రామ పరిధిలోని ఆయిల్‌ఫామ్ తోటలను కలెక్టర్ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా బోయినపల్లి రేణుక, నితీష్‌రావులకు సంబంధించిన మూడేళ్ల వయసుగల తోటను, కోడె రాములు కుటుంబానికి చెందిన ఆరునెలల వయసుగల తోటలను సందర్శించి రైతులతో మాట్లాడారు. పామ్ ఆయిల్ పంట సాగు ఎలా ఉందని, సాగులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా రైతులు పంట లాభదాయకంగా ఉందని, దీర్ఘకాలిక పంట కావడంతో తమకు సాగుచేయడం బాగుందని వివరించినట్లు తెలిపారు. ఈసంవత్సరం జిల్లాకు 3వేల ఎకరాలకు సాగుకోసం లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 440ఎకరాల్లో మొక్కలు నాటడం జరిగిందని, ప్రభుత్వం నుంచి ఈ ఆయిల్‌ఫామ్ పంట సాగు కోసం రైతులకు ఆర్థికసాయం, డ్రిప్ మొక్కలకు 80నుంచి 100శాతం రాయితీలు అందించడం జరుగుతుందని తెలిపారు.

**- విద్యార్థులకు నాణ్యతతోకూడిన ఆహారం అందించాలి..:**



ఈసందర్భంగా వంటశాలను తనిఖీచేసి పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి శుచిరుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను తనిఖీచేసి త్వరగా పూరినత చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ప్రతీరోజు బడికి హాజరు కావాలని, ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటిం చాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సంద ర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను, రిజిస్ట ర్లను పర్యవేక్షించారు. కేంద్ర నిర్వాహకులు రిజిస్టర్లను సరైన విధంగా నిర్వ హించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఏవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, డీడబ్ల్యుఓ జయంతి, ఉద్యానవన శాఖ అధికారిణి కెఆర్.లత, తహసీల్దార్ వినయలత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం మండలంలోని వనపర్తి గ్రామ పరిధిలోగల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజనపథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు.



## వరంగల్ వార్త

# బాధిత కుటుంబానికి మార్నేని పరమార్శ

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన మామిండ్ల తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం మృతుడి దశదిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరై మృతుడి చిత్ర పటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్‌లు ఆడెపు దయాకర్, జన్ను కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు కద్దూరి రాజు, బొల్లెపెల్లి మధుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, మండల నాయకులు కొత్తూరి మధుకర్, కొత్తూరి సునిల్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీలు సందర్శించిన అదనపు కలెక్టర్

*గూడూరు, జూలై 24, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి, అయో ధ్యాపురం గ్రామ పంచాయ తీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో బుధవారం సందర్శించారు. మండలంలో కొంత మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సర్వీసుల రెగ్యులరైజన్ ప్రక్రియలో భాగంగా అదనపు కలెక్టర్ ఈ రెండు పంచాయతీలను సందర్శించి రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామపంచాయతీల పరిధిలో పారిశుద్య నిర్వహణ, నర్సరీల నిర్వ హణలతో పాటు ఇతర విధి నిర్వహణలకు సంబంధించి పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలపై సమీక్షించారు. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ ఉన్నారు.

# అంగన్‌వాడీకేంద్రం, అమ్మ ఆదర్శపాఠశాలల పనులు పరిశీలన

### -అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*బచ్చన్నపేట, జూలై 24 ప్రభాతవార్త :*



మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు అదనపు కలెక్టర్‌కు పూలతోస్వాగతం పలికారు. ఈ క్రమంలోఅంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల బరువు, పోషణకు సంబంధించిన రికార్డులను తనిఖీచేశారు. పిల్లల ఎత్తుకు బరువు కొలతలను పర్యవేక్షించారు. వంట గదిలోని గుడ్లు, పాలు, పప్పు వంటి సరుకుల నాణ్యతను పరిశీలించి పౌష్టికాహారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి వనమహోత్సవంలో భాగంగా పూలమొక్కను నాటారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యుత్‌సరఫరా, తాగునీరు వంటి వాటిపై సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన మరమ్మతుల పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. తనిఖీలో ఎంపీడీవో విశాలాక్షీ, సీడీపీవో రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచిన వ్యక్తి కేసీఆర్

**-మాజీ మంత్రి దయాకర్‌రావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యపాత్ర పోషించారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని శిక్షణ పొందిన లింగాలఘణపురం మండలానికి చెందిన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ మహిళల గురించి ఆలోచించి పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రులు ఇద్దరే ఇద్దరని ఒకరు ఎన్టీఆర్ కాగా, మరొకరు కేసీఆర్ అన్నారు. నాడు ఎన్టీఆర్ మహిళల గురించి ఆలోచించి డ్వాక్రా గ్రూపులు పెడితే నేడు కేసీఆర్ ఐకేపీ సెంటర్లను బలోపేతం చేసి మహిళలను అభివృద్ధి పథంలో ముందుంచడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. నేడు ఈ ప్రభుత్వం మసిపూసి మారేడు కాయచేసినట్లుగా మహిళలకు 2500పెన్షన్లు పెంచుతాం రైతుబంధు పెంచుతాం, కళ్యాణలక్ష్మీ లక్షరూపాయలతోపాటు తులం బంగారం అనేసరికి ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌పార్టీకి



అధికారం కట్టబెట్టారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకుండా ఆ డబ్బులు ఏదో రైతు రుణమాఫీ అని నిధులు మళ్లించి ఆ రుణమాఫీకి కూడా అనేక కొర్రీలు పెట్టి రైతులను మోసం చేస్తున్నదన్నారు. కుటుంబం సాఫీగా నడవాలంటే భర్తతోపాటు భార్యకూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకోసమే నేడు కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ, బస్వగాని శ్రీనివాస్, వికలాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మండల మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## దయాకర్‌రావు ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

*దేవరుప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మండల నాయకులు కొల్లూరి సోమయ్య, జోగు సోమనర్సయ్య, ఏల సోమసుందర్, కొత్త జలేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్, సుడిగెల హనుమంతు, కోతి ప్రవీణ్, తాళ్లపల్లి మహేష్, కుతాటి నర్సింహులు, కారుపోతుల భిక్షపతి, అనంతోజు కృష్ణమూర్తి, గండిపెల్లి యాకయ్య, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



## మండల ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశం

*పాలకుర్తి, జూలై 24 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో మండల ప్రత్యేకాధికారి డీఆర్‌డీవో మొగులప్ప అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఏపీవోలు పలు అంశాలమీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మొగులప్ప మాట్లాడుతూ ప్రతీ బుధవారం ప్రత్యేకాధికారులు పంచాయతీకార్యదర్శులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేయాలని, ప్రతీ గురువారం గ్రామాలలోని పాఠశాలలను సందర్శించాలని, మంగళ, శుక్రవారాల్లో డ్రై డేగా పాటించి వాటరింగ్ డే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే గ్రామాలలో కుక్కల బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకుంటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, ఎంపీడీవో రాములు, ఏపీవో మంజుల, మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# ఏ లక్ష్యంతో ఇచ్చామో ఆ లక్ష్యం సాధించాలి

**- రాజకీయంగా మభ్యపెట్టడానికి కుట్టుమిషన్‌లు ఇవ్వడంలేదు**

**- కుట్టుమిషన్‌లతో నాపని అయిపోలేదు.. తిరిగి పనికల్పిస్తా..**

**- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మేము ఏ లక్ష్యంతో కుట్టుమిషన్‌లు ఇచ్చామో ఆ లక్ష్యం సాధించే విధంగా ఉండాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామ పరిధిలోగల శ్రీసత్యసాయి కన్వెన్షన్‌హాల్‌లో పోచంపల్లి ఫౌండేషన్ అండ్ సీఎస్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలానికి చెందిన కుట్టు శిక్షణ పొందిన సుమారు వేయి మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లిశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో మభ్యపెట్టేందుకో లేదా ఇక్కడ ఎమ్మెల్యేగానో ఎంపీగానో కావాలనే ఉద్దేశంతో ఈ కుట్టుమిషన్లు అందించడం లేదని, మా అక్క చెల్లెల్లు వారి కాళ్లపై నిలబడాలనే సంకల్పంతో పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా వేయి మంది మహిళలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కుట్టు మిషన్ పంపిణీతోనే నా పని అయిపోలేదని, మీకు తిరిగి పనికల్పిస్తానని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేము ఏ లక్ష్యంతో కుట్టు మిషన్లను ఇచ్చామో ఆ లక్ష్యం సాధించే విధంగా ఉండాలి కానీ ఎవరూ వాటిని



అమ్ముకోవద్దని సూచించారు. అలాగే రాబోయే రోజుల్లో మహిలలతోపాటు మీ మండలంలో గల యువతకు స్పాట్స్ కిట్స్, నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మా ఫౌండేషనన ద్వారా అందిస్తామన్నారు. మీ వాళ్లనుంచి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లుగా గెలువ వచ్చు, మీకు ఆ చాతుర్యం ఉంటే మిమ్మలను రాజకీయాలలో తీసుకొని వస్తానని అవకాశం కల్పిస్తామన్నారు. అదేవిధంగా జీడికల్ ఆలయ అభివృద్ధి ఏవిధంగా చేయాలో అనుకున్నానో అదేవిధంగా మీ అభివృద్ధికోసం ఈ కార్యక్రమం తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. అనంతరం కేటీఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ, బస్వగాని శ్రీనివాస్, వికలాంగుల కార్పోరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి, మండల మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శ్రీసోమేశ్వర ఆలయంలో సంకటహర చతుర్థి

*పాలకుర్తి, జూలై 24 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ మహాగణాధిపతి స్వామివారికి ప్రదోషకాల గణపతి ఉపనిషత్తుతో అభిషేకం, గరకదండ అలంకరణ, నీరాజనం మంత్రపుష్పములు తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై జేసీ విచారణ

*రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :*



గత ఐదేళ్ల కాలంలో రఘునాథపల్లి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగానికి మాజీ సర్పంచ్ పాల్పడ్డాడని కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషాకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ పింకేష్‌కుమార్ జీపీ కార్యాలయానికి చేరుకొని డీపీవో అనిల్‌కుమార్ సమక్షంలో గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టారు. ఇప్పటివరకు నిధుల దుర్వినియోగంపై ఎందుకు విచారణ ఆలస్యం చేశారంటూ డీపీవో అనిల్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించి వాస్తవాలు ఏమిటనేది త్వరగా పూర్తిచేసి నివేదిక ద్వారా అందించాలని జాయింట్ కలెక్టర్ డీపీవోను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేంధర్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల స్పెషల్‌ఆఫీసర్ రాజేందర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కవిత, ఫిర్యాదుదారులు స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

*తరిగొప్పుల, జూలై 24 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలపరిధిలోని కనీల కుంట్ల గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి అనిల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రానికి వచ్చే పిల్లలకు, గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని నాణ్యతగా తగు మోతాదులో అందించాలని, పిల్లలు మంచి లక్షణాలు పొందే విధంగా అవగాహనతో కూడిన విద్య అందించాలని తగు మోతాదులో అందించాలని, పిల్లలు మంచి లక్షణాలు పొందేవిధంగా అవగాహనతో కూడిన విద్యను అందించాలని, తగు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్బా ఆలం, పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుక సందర్భంగా బుధవారం నర్సంపేట అభివృద్ధి ప్రధాత



మరియు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుమేరకు నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, క్లస్టర్ బాధ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్ను ముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మాప్రసాద్, ఎండి పాషా, దేవోజు తిరుమల సదానందం, గందె రజితచంద్రమౌళి, పట్టణప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు సంపంగి సాలయ్య, బీరం నాగిరెడ్డి, రావుల సతీస్, దొంగల సురేష్, బాబు, పెరమాండ్ల రవి, నాయిని వేణు నరేందర్, రచ్చ రఘు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, పార్టీ ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, పట్టణ నాయకులు చుక్క అనిల్, తోట సుదర్శన్, ఐలయ్య, మోడం రామకృష్ణ, సుందరగిరి క్రాంతి, సోషల్ మీడియా బాధ్యులు నల్ల రవీందర్, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్, యూత్ నాయకలు కమల్ సందీప్, నాగరాజు, అనిల్, అనంతరెడ్డి



తదితరులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకను జరుపుకున్నారు.

**నెక్కొండలో** :నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారకరామారావు పుట్టి రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెకొనంకడ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, లాయర్ కొమ్ము రమేష్‌యాదవ్, తాటిపల్లి శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపిపిలు దొనికెల సారంగపాణి, కర్పూరపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బాదావత్ రవి, బల్ల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బాదావత్ రవి, బల్ల వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ దేవబోయిన వీరభద్రయ్య, తోట సాంబయ్య, గిరికపాటి కృష్ణరావు, కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, నెక్కొండ బీఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు బొడ్డుపెల్లి రాజు, యూత్ నాయకులు తడుగుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**:మండలంలోని గిర్నిబావి పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు జన్మదిన వేడుకలు బుదవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య కేక్‌ను కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం శ్రమించాల న్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ ఎంపిటిసి పిండికుమారస్వామి, మాజీ సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, ఒడేటి తిరుపతిరెడ్డి, నాయకులు నగరబోయిన తిరుపతి, ముదురకోల కృష్ణ,



అంబరి రమేష్, గుంపెల్లి జనార్ధన్‌రెడ్డి, మోహన్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**:మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి కేక్ కట్ చేసి మండల పార్టీ పక్షాన కేటిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ భవిష్యత్ తెలంగాణ ముఖ్యమంత్రి కేటి రామరావు అన్నారు. ఈ కార్యక్రమానికి ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, మాజీ సర్పంచ్ నానబోయిన రాజరామ్, బొట్ల ఎల్లస్వామి, మాజీ ఎంపిటిసిలు జన్ను జయరావు, ఒదెల రవి, పొడేటి ప్రకాశం, గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, కొత్తపల్లి అశోక్, జున్నూరి అశోక్, నాయకులు గుమ్మడి వేణు, గోనెల నరహరి, యూత్ ప్రధాన కార్యదర్శి గన్నారం అనిల్, ఆకుల సాంబరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శులు తిప్పరపు రాంబాబు, రాజు, పార్టీ నాయకులు కక్కెర్ల సురేష్, పరికి నవీన్, పొడేటి సాగర్, కోయల కన్నయ్య, గంగారపు వినయ్, శనిగరం అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రవర్తన మార్చుకోవాలి

*నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త*

శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడే పోలీసులు తమ ప్రవర్తనను మార్చుకోవాలని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కమిటీ మెంబర్ బొట్ల పవన్ నల్లబెల్లి పోలీస్టేషన్‌లో అవసరాల నిమిత్తం ఎస్ఐని కలువడానికి స్టేషన్‌కు పోగా ఆ ఎస్ఐ బొట్ల పవన్‌ను గెటౌట్ అంటూ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఒక న్యాయవాదిని పట్టుకొని ఎస్ఐ అమర్యాదగా మాట్లాడటం సరికాదన్నారు. ఇందుకు బుదవారం నిరసనలో భాగంగా కోర్టు విధులను బహిష్కరించామని ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఏసీపీ కిరణ్‌కుమార్ న్యాయవాదులకు క్షమాపణ చెప్పడం వలన తమ నిరసను విరమించామన్నారు. పోలీసులు తమ ప్రవర్తనను మార్కుకొని న్యాయవాదులతో సఖ్యత కలిగి ఉండాలని అన్నారు. సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన పోలీసు వ్యవస్థ నియంతృత్వ పోకడలను అనుసరిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు



న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించడం, అక్రమ కేసులు బనాయించడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. పేరుకే ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తున్నారని పోలీస్టేషన్‌లలో భూముల పంచాయతీలు సెటిల్మెంట్లు జరుగుతున్నాయని పోలీసులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులకు తొత్తులుగా మారి వారు చెప్పిందే వింటున్నారన్నారు. ఇప్పటికైనా పోలిస్ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో పోలీస్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలలో అవినీతి పెరిగిపోయి రియల్‌ఎస్టేట్ దందాను ప్రోత్సహిస్తున్నారని దీంతో వివాదస్పదమైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ మూడు శాఖలు అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఎవరు డబ్బులిస్తే వారికే వంత పాడుతూ న్యాయాన్ని అమ్ముకుంటున్నారన్నారు. ఇలాంటి వ్యవస్థను మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా నర్సంపేట పోలీసులు తగదాలలో కల్పించుకొని సెటిల్మెంట్లు చేస్తూ నిజాన్ని కప్పిపుచ్చుతూ దోషులకు న్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైన మార్చుకోకపోతే ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని నర్సంపేటలో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన న్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తండ సారంగపాణి, రమేష్, రవి, అజయ్‌కుమార్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## వర్షాకాలంలో ప్రజలు జీవనశైలిలో జాగ్రత్తలు పాటించాలి

**-తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్**

*నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త*



నర్సంపేట వర్షాకాలం తుఫాను కారణంగా గత 5రోజుల నుంచి వర్షం కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ అన్నారు. వర్షాకాలంలో ప్రజలకు డెంగ్యూ విష జ్వరాలు వస్తున్న సందర్భంగా ప్రజలు పరిశుభ్రతను పాటించాలని అదేవిధంగా సంబంధించిన మున్సిపల్ శాఖ అధికారులు విష జ్వరాలు విజృంభించకుండా పారిశుద్ధ్యం డ్రైనేజీ రోడ్లపై నీరు ఆగడము వీధిలో పిచ్చి చెట్ల వీధిలో చెత్త పేరుకుపోకుండా సత్వర చర్యలు చేపడుతూ అలాగే ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు డెంగ్యే విష జ్వరాలపై అవగాహన కల్పిస్తూ ముందు జాగ్రత్త చర్యగా ప్రజలకు మందుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ప్రైవేట్ వైద్యులు ప్రజలకు వైద్య సహాయ సహకారాలు అందించాలని వీధులలో వర్షపు నీరు ఆగకుండా మరియు దోమల మందు బ్లీచింగ్ పౌడర్ నీళ్ల ఆగిన చోట ఇంటి పరిసర ప్రాంతాలలో ఖాళీ స్థలాలలో వర్షపు గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు కొట్టాలని మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు సేవలు అందించాలని జావిద్ అన్నారు.

## ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

*దుగ్గొండి, జులై 24,ప్రభాతవార్త*



ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వన మహోత్సవంను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో పారిశుద్ధ్య పనులపై గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏపివో శ్రీనివాస్, స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, శివకుమార్, సతీష్, దిలీప్‌కుమార్, నరేష్, శ్రీకాంత్, కావ్య, స్పందన, వాణి, సిఏలు రాజు, సమ్మయ్య, భద్రు, ఫీల్డ్ అసిస్టెం ట్లు బాలునాయక్, రమేష్, సుమలత, రాణి, కవిత, స్వర్ణపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన నాదేండ్ల శ్రీనివాసన తండ్రి నాదెండ్ల తిరుపతయ్య మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి బుదవారం పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, ఈదునూరి దిలీప్, మూసిన శ్రీనివాస్, ఇండ్ల రవి, మహ్మద్ అన్వర్‌పాషా, రావుల శ్రీధర్‌రెడ్డి, తాళ్లపల్లి భాస్కర్, కక్కెర్ల ఐలయ్య, ఈదునూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సీపీఐ నాయకులు

*భూపాలపల్లి, జూలై24, ప్రభాతవార్త*

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంకు అన్యాయం జరిగిందని నిరసన వ్యక్తం చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్ కాలనీలో బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలను ఇవ్వటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు, 8 మంది ఎంఎల్ఎలు ఉండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికి బడ్జెట్‌లో



తెలంగాణ రాష్ట్రంకు అన్యాయం చేశారన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ సుమారు రెండు గంటలపాటు మాట్లాడినప్పటికి ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రస్తావించలేదన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీకి నిధుల కేటాయింపు చేయకపోవటం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ప్రాంతంకు అన్యాయం చేసిన బీజేపీ ప్రభుత్వ తీరుపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు చేపట్టాలని కోరారు. నాయకులు క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, ఆరబోయిన వెంకటేష్, పీక రవికాంత్, పొనగంటి లావణ్య, కాంతారావు, యాకూబ్, గోలి లావణ్య, వనిత, సంధ్య, శ్రీలత, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*కాటారం, జూలై 24, ప్రభాతవార్త*



మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకర్ ఆదేశాలల మేరకు కేటిఆర్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్న అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ...నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగములో కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత కేటిఆర్‌దే అని, వారి చేసిన సేవలను కొనియాడారు. కేటిఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండి, రాబోయే కాలములో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములో కీలక భూమిక పోషించాలని, వారి యువ నాయకత్వం భవిష్యత్తులో రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలుపుతూ మరొక్కసారి కేటిఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్‌తో పాటు ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఊర వెంకటేశ్వరరావు, మండల లక్ష్మారెడ్డి, గాలి సడవలి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండగొర్ల వెంకటస్వామి, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి చౌదరి, మమత, నాగమణి, కాటారం పట్టణ అధ్యక్షులు ఉప్పు సంతోష్, తైనేని సతీష్, నాయకులు దుర్గారావు, అశోక్, జాగిరి మహేష్, పసుల శంకర్, రవి, జాడి శ్రీశైలం, మానెం రాజబాబు, దేవేందర్, శ్రీరాముల రజనీకాంత్, తూటి మనోహర్, మాదాసు మొండి, చకినాల ప్రశాంత్, మేడిగడ్డ రాజబాబు, మంతుర్తి రాజ్‌కుమార్, పార్టీ ప్రతినిధులు, నాయకులు, మహిళా విభాగం, నాయకురాళ్లు, యూత్ విభాగం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేశారు.

## పేరుకుపోయిన చెత్తచెదారం తొలగింపు

*మహాముత్తారం, జూలై 24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం-పెగడపల్లి మధ్యలో ఉన్న పెద్దవాగు ప్రవాహానికి పైపులలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని నిమ్మగూడెం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బందితో తొలగింపజేశారు. వాగులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అలాగే సీజనల్ వ్యాధుల భారీన పడే ప్రమాదం ఉందని, కావున ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సంబంధిత ప్రజలకు వారు సూచించారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

*గణపురం, జూలై 24, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భైరగాని కుమారస్వామి, పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, పేరాల దేవేందర్ రావు, కట్ల శంకరయ్య, ఈడబోయిన సంతోష్, బోట్ల స్వామి, మామిడి రమేష్, రాంనర్సింహారావు, మద్దెల అశోక్, రమణచారి, పుట్ట వెంకన్న, శ్రీకాంత్ వాజిత్, సాయిరాం, గౌతమ్, హఫీజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతిగృహ సమస్యలు పరిష్కరిస్తాం

**-బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి దాడోళ్ళ క్రాంతి కిరణ్**

*గణపురం, జూలై 24, ప్రభాతవార్త*



బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారి దాడోల్ల క్రాంతి కిరణ్, వసతి గృహ సంక్షేమ అధికారి గౌరోజు మాధవిలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రస్తుత భవనం భారీ వర్షాల వల్ల కురుస్తుందని కొన్ని గదుల్లో పెచ్చులూడి పడుతున్నాయని దీంతో విద్యార్థినిలను ఇంటికి పంపించడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితిని జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారం రోజుల్లో విద్యార్థినిలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని వారన్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వసతి గృహంలో ఉన్న విద్యార్థినిలందరికి వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. హాస్టల్ పరిస్థితిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిగి తెలుసుకున్నారని వారం రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని చెప్పారని వారన్నారు.

## గణపురం ఎస్సైగా ఆర్.అశోక్

**-ఎస్ఐ సాంబమూర్తి సిసిఎస్ భూపాలపల్లికి బదిలీ**

*గణపురం, జూలై 24, ప్రభాతవార్త*

గణపురం నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఆర్ అశోక్‌ను నియమించినట్లు డిఐజి జోనల్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. గణపురం ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ మచ్చ సాంబమూర్తి బదిలీపై భూపాలపల్లి సిసిఎస్ ఎస్సైగా వెళ్లగా, ములుగు విఆర్ నుండి గణపురం నూతన ఎస్ఐగా అశోక్‌ని నియమించారు.



## వీధి కుక్కల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

*టేకుమట్ల, జూలై 24, ప్రభాతవార్త*

టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో వీధి కుక్కలను నివారణకు తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ. రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన ఆకునూరి చంద్రమ్మ ఇంట్లో నిద్రపోతున్న వృద్ధురాలపై వీధి కుక్కలు దాడి చేయగా ఆమె తీవ్ర గాయలతో ఎంజీఎంలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. గత పది రోజుల క్రితం మండల కేంద్రానికి చెందినన ఎరువెల్లి నరేష్ ఇంట్లో నిద్రిస్తుండగా. వీది కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినాయి. ఏదో ఒక గ్రామంలో ప్రతిరోజు వీధి కుక్కలు దాడి చేస్తూనే ఉన్నాయి అని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి. వీధి కుక్కల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

*భూపాలపల్లి, జూలై24, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ పుట్టినరోజు వేడుకలు భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రాగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గుం వెంకటరాణి సిద్ధూ, వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు మేకల సంపత్‌కుమార్, బేతోజు వజ్రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపోలో ప్రమాదరహిత వారోత్సవాలు

*భూపాలపల్లి, జూలై24, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఆర్టీసి డిపోలో బుధవారం ప్రమాదరహిత వారోత్సవాలు డిపో మేనేజర్ జి లక్ష్మీనారాయణ ఆద్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా రవాణ శాఖ అధికారి ఎండి సందాని హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, క్రమశిక్షణతో వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిపోకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 26న మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు

*మహాదేవపూర్(కాటారం), జూలై 24, ప్రభాతవార్త*

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం కలిసి మేడిగడ్డ పర్యటనకు వెళ్తామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. 26న మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌజ్లు సందర్శిస్తామని తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో చెప్పారు. లక్షల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీని చెరో ఎనిమిది సీట్లలో గెలిపిస్తే రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**-కాంగ్రెస్‌పార్టీ**

**జిల్లా నాయకులు శంతన్‌రామరాజు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై24,ప్రభాతవార్త




కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిరుద్యోగ జెఏసి జిల్లా అధ్యక్షుడు కమ్మగాని కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్ పూజా జూటా అని ధ్వజమెత్తారు. తెలంగాణ నుండి ఎనిమిది సీట్లు ఇస్తే రాష్ట్రానికి గుండుసున్నా చేతిలో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు బంగారుబాట వేస్తుంటే కేంద్రం నిధులు ఇవ్వకుండా ప్రజలను వంచిస్తుందన్నారు. అసలు బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావనే లేకపోవడం ఏంటని తెలంగాణ భారతదేశంలో భాగం కాదా అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాములునాయక్, హన్మంతు, వెంకన్న, యాకుబ్, రమేష్, జగన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌నాయక్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**-కిషన్‌నాయక్‌కు సన్మానించిన దుడ్డెల రామ్మూర్తి**

మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త



సామాజిక ఉద్యమనేత గుగులోతు కిషన్‌నాయక్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కెవిపిఎస్ సంఘం నాయకులు దుడ్డెల రామ్మూర్తి అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన కిషన్‌నాయక్‌ను బుధవారం ఆయన స్వగృహంలో శాలువాతో సత్కరించారు. అనంతరం రామ్మూర్తి మాట్లాడుతూ దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషిచేశాడన్నారు. గ్రామాల, తండాల ప్రజలను చైతన్య పరుస్తూ మహాత్మజ్యోతిబాపులే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌లను ఆదర్శంగా తీసుకొని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడన్నారు. ఆయన వెంట హేమనాయక్ తదితరులు ఉన్నారు.

## వ్యాదినిరోదక టీకాలు వేయించుకోవాలి

మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు వ్యాది నిరోదక టీకాలు వేయించుకోవాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు మున్సిపాలిటిలోని కృష్ణకాలనీ సబ్‌సెంటర్ నందు నిర్వహించే వ్యాది నిరోదక టీకా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి జ్వరానికి సంబందించి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్వరం వచ్చిన వారిని నమోదు చేసుకొని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా వ్యాదుల నుండి రక్షణ పొందాలని, దోమతెరలను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భవిత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఎస్పిని కలసిన బయ్యారం ఎస్సై

బయ్యారం,జూలై24,ప్రభాతవార్త



బయ్యారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరిన ఎస్సై కోయిల తిరుపతి బుధవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. 2020బ్యాచ్‌కు చెందిన ఎస్సై తిరుపతి గతంలో కేసముద్రం, డోర్నకల్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై బయ్యారంకు వచ్చారు.

## తెలంగాణపై బిజెపి సవతితల్లి ప్రేమ

గార్ల, జులై24 ప్రభాతవార్త:



కేంద్రబడ్జెట్ కెటాయింపులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మరోసాయి మొండిచెయ్యి చూపి సవతితల్లి ప్రేమను చూపిందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయిచూపడాన్ని నిరసిస్తు మండల కమిటి ఆద్వర్యంలో బుధవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో కేంద్రబడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రబడ్జెట్‌లో ఆంధ్ర, బిహార్ రాష్ట్రాలకు అధిక నిధులు కెటాయించడం సరియైనది కాదని పార్లమెంటు ఉన్నది పార్టిల కోసం కాదని అన్ని రాష్ట్రాల అభివృద్ధియే లక్ష్యంగా తీసుకోవాలని విమర్శించారు. విభజన హామీలను దృష్టిలో పెట్టుకొని కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ములుగులో ట్రైబల్ యూనివర్శిటీ, బయ్యాం ఉక్కు పరిశ్రమ,లకు ఎక్కువ నిధులు రాబట్టడంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్ పూర్తిగా విఫలమైనారని ఆరోపిస్తు దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి బడ్జెట్‌లో సమాన ప్రాతినిధ్యం చూపాలని, అలాచూపకుండా తెలంగాణ రాష్ట్రంనకు ఇచ్చిన హామీలను పూర్తిగా వదిలేయడం సమంజసం కాదని దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహరావు, లావుడ్య భీముడు, మాగం లోకేష్, శివ, నగేష్, సాయి, తదితరులున్నారు.

## విభజన హామీలను మరిచిన కేంద్రం

గార్ల, జులై24 ప్రభాతవార్త:



కేంద్రం పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో సమర్పించిన బడ్జెట్‌లో తెలంగాణ విభజన హామీల ప్రస్తావన లేకపోవడం విచారకరమని మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదిరే ప్యాకేజీ ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపి రాష్ట్రానికి తీవ్రఅన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్రవిభజన సందర్బంగా ఇచ్చిన హామీలలో ఎలాంటి కెటాయింపు లేదని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసెత్తలేదని గత యుపిఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా ఉన్న పోరికబలరాం నాయక్ ఆద్వర్యంలో బయ్యారం గుట్టను పరిశీలించి సమీక్షలు జరిపి విభజనచట్టంలో పొందుపరచడం జరిగిందని సూచించారు. రాష్ట్రంలో బిజెపి పార్టికి 8మంది ఎంపిలను గెలిపించిన తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసినందుకు రానున్న సంస్థాగత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పెర్కొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

బయ్యారం,జూలై24,ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామా రావు జన్మదిన వేడుకలను బుధవారం గంధంపల్లిలో తాత గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఒకరి కొకరు తినిపించుకొని కేటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. శరత్, రాము, రాజేష్, మమత రాజేష్, రామారావు, పుల్లయ్య, తరుణ్, నవీన్, నర్సయ్య, శ్రీను, వీరబాబు, వీరయ్య, క్రాంతి, వెంకన్న, మహేష్, ఉదయ్, నరేందర్, గణేష్, సంపత్, యాకయ్య, లెనిన్, శ్రీకాంత్, గోపి పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఎస్టి కార్పోరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్‌ను కలసిన వెంకట్‌నాయక్

మహబూబాబాద్,జూలై24,ప్రభాతవార్త



ఆదివాసి కాంగ్రెస్ జాతీయ వైస్ చైర్మన్ తెజావత్ బెల్లయ్యనాయక్ ఇటీవల ఎస్టి కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయడంతో బుధవారం టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంటక్‌నాయక్ హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలకు విధేయునిగా ఉంటూ పార్టీ పటిష్టానికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. అదేవిధంగా రాహుల్‌గాంధీ పాదయాత్రలో పాల్గొని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వారి వెంట నడిచారన్నారు.

## మరిపెడ ఎంపిడివోగా విజయ

మరిపెడ,జూలై24,ప్రభాతవార్త



మరిపెడ ఎంపిడివోగా విజయ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన చిన్నగూడూరు ఇంచార్జ్ ఎంపిడివో రామారావు చిన్నగూడూరుకు వెళ్లగా సూర్యాపేటలో ఎంపిడివోగా విధులు నిర్వహించిన విజయ మరిపెడలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని 44గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపివో ధరావత్ సోంలాల్, సూపరింటెండెంట్ యాకుబ్‌లు శాలువా కప్పి పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరు సమయపాలన పాటిస్తూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదన్నారు.

## 24వ వార్డు అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**-మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై24,ప్రభాతవార్త



మున్సి పాలిటి పరిధిలోని 24 వార్డులోని లెనిన్‌నగర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మమాట అంగన్వాడి బాట కార్య క్రమంలో చిన్నారు లకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఏసిడిపివో విజయలక్ష్మిలు కలసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు నూతన జాతీయ విద్యావిధానం ద్వారా పిల్లలకు ఆటపాటలతో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. మానసిక పురోగతికి అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహపడుతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా పిల్లల నాగలక్ష్మి చిన్నారులకు పలకలు, బలపాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్వాడి టీచర్లు స్నేహబిందు, రేణుక, భారతమ్మ, అంబారామి, ఏఎన్ఎం అశ్విని, దీనాదయాతి, ఆశలు విజయ, శంకర్, కిరణ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*తొర్రూరు,జులై 24,ప్రభాతవార్త*

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర యంలో ఏర్పాటు చేసిన కేటార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు హాజరై కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 2500 పింఛన్లు పెంచుతా ం రైతుబంధు పెంచడం కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని గొప్పలు చెప్పుకున్నా రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌కు



అధికారం కట్టబెట్టారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ అని అనేక కొర్రీలు పెట్టి రైతులను మోసం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, శ్రీనివాసరావు కర్నే నాగరాజు, గుగులోతు శంకర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,వెంకన్న కుర్ర శ్రీనివాస్ గౌడ్,అంకుష్ పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు,యూత్ నాయకులు, యువజన నాయకలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** ః మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బిఅర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కెటిఅర్ జన్మధిన వేడుకను బిఅర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు వడపల్లి సందీఫ్,సోషల్ మీడియా ఇంచార్జ్ బైరు వినయ్,బింగి శరత్‌బాబు, బత్తిని మురళి,మునిగంటి రమేష్, చెడుపాక రమేష్,సాయి,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఎల్‌ఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

*నెల్లికుదురు, జూలై 24, ప్రభాతవార్త*



మండలానికి నూతన ఎస్సైగా విచ్చేసిన రమేష్‌బాబును మర్యాధపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి శాలువాతో సన్మానించినట్లు ఎల్‌ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు గుగులోతు వీరన్ననాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఎస్సై రమేష్‌బాబును సన్మానించగా, తనస్వగ్రామం కొడెంగలగుట్ట తండా గ్రామపంచాయతీకి బదిలీపై విచ్చేసిన పంచాయతీ కార్యదర్శి చుక్కల ప్రవీణ్‌ను శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.

## గోరింటాకుతో ఆరోగ్య ప్రయోజనాలు

*తొర్రూరు,జులై 24,ప్రభాతవార్త*



గోరింటుకుతో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని లయన్స్‌క్లబ్ ఎఫ్ డబ్ల్యూసీ చైర్ పర్సన్ వి.శారద అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్‌సేవా తరుణి అధ్యక్షులు మాధవపెద్ది వాణి ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. సేవా తరుణి ప్రతినిధులు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. గౌరీ మాతకు ప్రత్యేక పూజలు చేసి పాటలు పాడుతూ ఒకరి చేతికి మరొకరు గోరింటాకు పెట్టారు. ఎర్రగా పండిన చేతులను చూసి మురిసిపోయారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుంటే రుతువు మారిన వేళ కాళ్లు,చేతులు,గోళ్లు శుభ్రపడతాయని, రోగ నిరోధకంగా పనిచేయడంతో పాటు అంటూ వ్యాధులను కూడా దూరం చేస్తుందని తెలిపారు. గోరింటాకు మహిళలకు సౌభాగ్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు చేయూత అందించాలని కోరారు. మహిళల అభ్యున్నతికి సేవాతరుణి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సభ్యురాలు ఎస్ నాగవాణజ,క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ఆర్.శ్రీదేవి,ఎల్ సీ ఐఎఫ్ వి.శైలజ,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పి.రజిత,క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీదేవి,క్లబ్ సెక్రటరీ ఏ.రాధిక,క్లబ్ ట్రెజరర్ జి.మణి,క్లబ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.దీప,ప్రతినిధులు రాజసుకన్య ,పద్మ,ే ంణుక, పద్మావతి, స్వాతి,జ్యోతి,సుధ,వరలక్ష్మి,ఉమాదేవి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్కీమ్‌లను తొలగించడం సరికాదు

**-సిఐటియు నాయకులు వీరన్న**

*మరిపెడ,జూలై24,ప్రభాతవార్త*




బిల్డింగ్ కార్మికులకు పనిసమయంలో కాలు, చేయి విరిగిన ప్రమాధంలో సంక్షేమబోర్డు వారు ఇచ్చే ఉపశమన ఆర్థిక సహాయాన్ని రద్దుచేయడం సరికాదని సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని బిల్డింగన అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్క్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిల్డింగ్ కార్మికులు పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. ప్రమాధంలో వారికి అందించే రూ.15వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం రద్దుచేయడం హేయమైన చర్య అన్నారు. రద్దు పరిచిన స్కీమ్‌లను వెంటనే పునరుద్దరించాలని కోరారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, ఉప్పలయ్య, వీరన్న, యాదగిరి, ముత్తయ్య, ఎల్లయ్య, రాములు, పాప, బిక్షం, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ఎంపివోగా సోమలాల్

*మరిపెడ,జూలై24,ప్రభాతవార్త*



మరిపెడ ఎంపివోగా డి.సోమలాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన పూర్ణచందర్‌రెడ్డి తొర్రూరు పట్టణానికి బదిలీ కాగా నర్సింహులపేటలో విదులు నిర్వహించిన సోమలాల్ మరిపెడలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు ఆయా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అప్ అండ్ డౌన్ చేయెద్దన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసినప్పుడే వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి మరిపెడ మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు. ఆయన వెంట సూపరింటెండెంట్ యాకుబ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## పెండింగ్ ఫిజురియంబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి

*బయ్యారం,జూలై24,ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా విద్యారంగ వ్యవస్థ మాత్రం మారడం లేదని ఫీజురియంబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్‌లు ఇచ్చేది లేదంటూ కొన్ని కళాశాలల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. విద్యారంగానికి 30శాతం బడ్జెట్‌ను పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్ మెంట్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.

## విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందజేయాలి

*దుగ్గొండి, జులై 24, ప్రభాతవార్త*



విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందేలా చేయాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో బుదవారం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. అనంతరం మందపల్లి పాఠశాలలో ప్లాంటేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. వంటకాలు ఎలా ఉన్నాయో విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుచికరమైన భోజనం అందేలా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారంలో ఎన్ని సార్లు గుడ్లు అందిస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యను పోంచే విధంగా చేయాలన్నారు. మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంచార్జి ఎంపిడిఓగా పూర్ణచందర్ రెడ్డి

*తొర్రూరు,జులై 24,ప్రభాతవార్త*



తొర్రూరు ఇన్చార్జి ఎంపీడీవో గా యడమల పూర్ణచందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేవారు,బుధవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. మరిపెడలో ఎంపీఓ గా పనిచేసిన ఆయన తొర్రూరు ఎంపీవోగా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పనిచేసిన ఎంపీడీవో సిలార్ సాహెబ్,ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డికి ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఎంపీఓగా పనిచేసిన గౌస్ కురవి మండలానికి బదిలీపై వెళ్లారు. ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పూర్ణచందర్ రెడ్డికి మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని,అందరూ సహకరించాలని కోరారు.

## స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలు నివారణ

*తొర్రూరు,జులై24,ప్రభాతవార్త*

డ్రైవర్ల స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించవచ్చని పెద్దవంగర ఎస్సై జి.ఉపేందర్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. డిపో మేనేజర్ పద్మావతి అధ్యక్షతన జరిగిన వారోత్సవాల్లో పాల్గొన్న ఎస్సై ఉపేందర్ కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,డ్రైవర్లు అప్రమత్తత పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. వర్షాకాలంలో వేగ నియంత్రణ చాలా ముఖ్యమని, మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, స్వీయ నియంత్రణ పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని కోరారు. బస్సులో ప్రయాణించేవారి ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయన్నది మరచిపోరాదన్నారు. సిగ్నల్స్ వద్ద స్టాప్ గీతలు దాటరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణం అన్నారు. డీఎం పద్మావతి మాట్లాడుతూ ఆర్టీసీ బసుల్లో ప్రయాణం సురక్షితమని ప్రమాదాల శాతం చాలా తక్కువని ఇప్పటికే ప్రజలు విశ్వసిస్తున్నామన్నారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ విజయ్,ఎస్ టీఐ రజిత,కంట్రోలర్ ఆర్ఎస్ కుమార్,సూపరిటెండెంట్ మల్లయ్య ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైస్ మిల్లులో తనిఖీ రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, జూలై 24, ప్రభాతవార్త

టాస్క్ ఫోర్సు పోలీసులు ఉమ్మడిగా తనిఖీలు చేపట్టి రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం వెలుగుచూసింది. అందిన సమాచారం మేరకు వరంగల్ టాస్క్ ఫోర్సు ఏసిపి మధుసూధన్ చెన్నారావుపేట ఎఎస్ఐ లక్ష్మణమూర్తి తమ సిబ్బదితో కలిసి గ్రామంలోని పేరుమాండ్ల శ్రీధర్‌రెడ్డికి చెందిన సాయిరాం బిన్నీ రైస్ మిల్లు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మిల్లులో అక్రమంగా నిలువ చేసిన 350 రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. వీటి విలువ రూపాయలు 9.10 లక్షలు ఉంటుందన్నారు. గ్రామాల్లో తక్కువ ధరలకు రేషన్ బియ్యం సేకరించి ఈ మిల్లుకు తరళిస్తారన్నారు. ఇక్కడ నుండి నేరుగా ఇతర ప్రాంతాలకు బియ్యాన్ని అధికారులకు యదేచ్చగా అమ్ముతున్నారన్నారు. పట్టుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల కోసం చెన్నారావుపేట పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. మిల్లు యజమాని శ్రీధర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్



తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించగా వాటిని నిర్ధారించేందుకు శాంపిల్స్ తీసుకొని వేయడం జరిగిందన్నారు. అట్టి వేదిక ఆధారంగా మిల్లు యజమానిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాముకాటుకు గంగిరెద్దు మృతి

ఇనుగుర్తి, జూలై 24, ప్రభాతవార్త

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పాము కాటుకు గంగిరెద్దు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది...ప్రతిరోజు మాదిరిగానే గడ్డి మేపడం కోసం వదిలిన ఎద్దు సాయంత్రం ఇంటికి వచ్చే వరకు నోటి నురుగలు కక్కుతూ మృతిచెందిందన్నారు .ఆట,పాటలు తెలిసిన ఈ గంగిరెద్దును కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు.మృతిచెందిన ఎద్దు విలువ రూ.70వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



## బాలుడి పై వీధి కుక్కల దాడి

పర్వతగిరి,జూలై 24, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బాసాని మనోజ్ కుమారుడు విహాన్ ఉదయాన్నే ఇంటిముందు ఆడుకుంటుండగా చిన్నారిని వీధి కుక్కలు కరవడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు.ముక్కు కనురెప్ప మరియు తలపై దాడి చేయడంతో అప్రమత్తమైన బాబు తల్లిదండ్రులు కుక్కలను చెదరగొట్టి వెంటనే బాలుడిని వరంగల్ ఎంజిఎం హాస్పటల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

### ఎక్కువైన వీధి కుక్కల బెడద..

పర్వతగిరి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క గ్రామంలో కుక్కల బెడద ఎక్కువవుతోంది.కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి.కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు.పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నాయి.పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారిపై కుక్కలు దాడికి పాల్పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దిచక్ర వాహనాలపై కార్లలో వెళ్లే వారిని కుక్కలు వెంబడిస్తుడడంతో వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజాము ఎం్ వాకింగ్‌కు వెళ్లే వారు కుక్కలు వెంబడి ఒడడంతో వాకింగ్‌కు వెళ్లడం కూడా మానేస్తున్నారు.హోటల్ బిర్యానీ సెంటర్లు చికెన్ సెంటర్లు వ్యర్థాలను విచ్చలవిడిగా వేయడం వల్ల గుంపులుగా కుక్కలు చేరి వ్యర్థాలను రోడ్ల మీదికి తీసు కువస్తున్నాయి.జంతు సంతాన నిరోధక కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.శునకాలను నియంత్రణ కేంద్రాలకు తీసుకువెళ్లి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించాలి.అనంతరం రేబీస్ టీకా ఇప్పించి ఎక్కడి నుంచి వాటిని తీసుకోచ్చారో అక్కడే వదిలివేయాల్సి ఉంటుంది.మండల వ్యాప్తంగా ఎక్కడా ఇలా జరుగడం లేదు.వీధి కుక్కలకు టీకాలు వేయాల్సి ఉండగా అధికారులు పట్టించుకోకపోవడంతో బెడద తీవ్రమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీధి కుక్కలపై ప్రత్యేక చొరవ చూపి సరైన టీకాలు వేయించి వీధి కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ చేయించాలని కుక్కల బారి నుండి కాపాడాలని కోరుకుంటున్నారు.



## అక్సిడెంట్ కేసులో 2 సంవత్సరాలు జైలు శిక్ష

దంతాలపల్లి,జూలై 24, ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో గత 2015సంవత్సరం నమోదైన అక్సిడెంట్ కేసులో 2 సంవత్సరాలు జైలు శిక్ష పడినట్లు ఎస్సై వైవి ప్రసాద్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి... .2015సంవత్సరం నమోదైన అక్సిడెంట్ కేసు క్రైం నెంబర్ 42/2015 యుఎస్ 304ఎ ఐపిసి పలు సెక్షన్ల కింద రామాంజాపురం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి వారి పనినిమిత్తం బైక్‌పై దంతాలపల్లికి వచ్చి తిరిగి వెళ్తుండగా కుమ్మరికుంట్ల పాలేరువాగు బ్రిడ్జివద్ద ఎదురుగా వచ్చే సూర్యపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏపి 29జడ్2739ను నడిపిన డ్రైవర్ బి వెంకన్న బైక్‌ను ఢీకొట్టగా శ్రీనివాస్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ క్రమంలో మృతుని తరుపున అక్కిరెడ్డి మహిపాల్‌రెడ్డి పిర్యాదు చేసిన నేపధ్యంలో కేసు నమోదు చేసుకుని విచారణ జరుపగా జెఎఫ్‌సిఎం తొర్రూరు మెజిస్ట్రేట్ సరిత బుధవారం తీర్పును 2సంవత్సరాల జైలు శిక్ష,రూ.2వేలు జరిమాన విధించారు.కాగ పిపి గణేష్,అనంద్‌తోపాటు కేసు నడిపించిన కోర్టు జి రాజారాం,ఎస్సై వైవి ప్రసాద్‌ను అభినందించారు.

## రోడ్డు ప్రమాదం హోంగార్డు దంపతులకు తీవ్ర గాయాలు

వాజేడు,జూలై 24, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంవలో హోంగార్డు దంపతులకు తీవ్రగాయాలైన సంఘటన బుధవారం జగన్నాథపురం జాతీయ రహదారి పై చోటు చేసుకుంది. విధులు నిర్వహించేందుకు వెళ్తున్న హోంగార్డు సవలం





రాధిక, ఆమె భర్త సవలం ఎర్రబాబు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, తవేరా ఏపి 23,ఏజి 2509 వాహనం వేంగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో దంపతుల ఇద్దరికీ తీవ్ర గాయాలైయ్యాయి. ఇది చూసిన స్థానికులు హుటాహుటీన 108 ద్వారా క్షతగాత్రులను ఏటూర్‌నాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించారు. జాతీయ రహదారిపై ఇష్టానుసారంగా వాహనాలు అతి వేగంగా నడుతుండటంపై స్థానికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వాహనాల అతివేగాన్ని నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కార్యదర్శి గణపతి దామేరకు చేసిన సేవలు మరువలేనివి

### -అంగన్వాడీ టీచర్లు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని దామేర గ్రామానికి 2018-2014 ఆగస్టు వరకు 5 ఏండ్ల 9 నెలలు గ్రామ ప్రజలకు కార్యదర్శిగా మిలుకూరి గణపతి సేవలు మరువలేనివి, గ్రామప్రజలు, రాజకీయ నాయకుల మదిలో ఉండే విధంగా తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన బెట్టి ప్రజలకకు సేవ చేప విధంగా ఉన్నారని వారు తెలిపారు. కార్యదర్శి మిలుకూరి గణపతి మంగళవారం బదిలీ అవుతున్న సమాచారంతో గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, రాజకీయ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు కార్యదర్శిని మనస్పూర్తిగా వీడ్కోలు సమావేశంలో పాల్గొని వారికి శాలువాలతో, బొకేలతో సత్కరించి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గణపతి మాట్లాడుతూ.. దామెర గ్రామానికి సేవలు చేయుటకు అదృష్టంగా భావిచానని, నాకు తోడ్పాటు చేసిన నాయకులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, గ్రామ పెద్దలకు, మాజీ సర్పంచులకు, మాజీ వార్డు సభ్యులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భూమిని కేటాయించాలి

### -జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన శనిగరపు స్వరూప వెంకటేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 774 గల 20 గుంటలు భూమి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు కేటాయించి ఇప్పించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవిన్యకు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప వినతిపత్రం అందించారు.

## డెంగ్యూతో మహిళ మృతి

వాజేడు, జూలై 24, ప్రభాతవార్త:

డెంగ్యూతో జగన్నాథపురం గ్రామానికి చెందిన బొగ్గుల కాంచన మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఏటూర్‌నాగారంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు.. బుధవారం పరిస్థితి విషమించడంతో భద్రాచలం ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించగా మృతి చెందారు. ఈమె భర్త ఉపాధ్యాయులుగా పని చేస్తూ జగన్నాథపురం గ్రామంలో స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు. ఈమె మరణంతో జగన్నాథపురం గ్రామం శోకసముద్రంలో మునిగింది.

## మృత దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రమేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని కోతుల నడుమ గ్రామంలో మరణించిన ఎర్రోళ్ల పోచయ్య కుమారుడు ఎర్రోళ్ల చంటి మృతదేహానికి పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రావణ్, సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫి పథకం పక్కాగా అమలు జరుగుతుంది

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫి పథకం పక్కాగా అమలవుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 27వేల 652మంది రైతు కుటుంబాలకు రూ.156కోట్ల 2లక్షల 60వేల రైతు రుణమాఫి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. రైతు రుణమాఫిలో వెనుకంజలో ఉన్న బ్యాంకుల వారిగా వివరాలు అడిగి తెలుసుకొని వెంటనే విడుదల చేయటుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎమైనా సాంకేతిక సమస్యలుంటే సంబందిత అధికారులు తమ దృష్టికి తీసుకరావాలని బ్యాంకర్లను ఆదేశించారు. మిగిలిన రుణమాఫి నిధులను రైతుల సేవింగ్ అకౌంట్‌లోకి విడుదల చేయాలని అందుకు బ్యాంకర్లు వ్యవసాయ సహకార శాఖ అధికారులతో కలసి సమన్వయంతో పనిచేసి వెంటవెంటనే అమలు చేయాలన్నారు. డిసిసిబి సహకార సంఘాలు ఖమ్మం, వరంగల్ అధికారులు వారి యొక్క బ్రాంచ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసి రైతులకు రుణమాఫి నిధులు మంజూరు



చేయాలన్నారు. రుణమాఫి పథకం అమలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, లీడ్‌భ్యాంక్ మేనేజర్ మూర్తి, వ్యవసాయ సహకార శాఖ అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కార్యక్రమం అమలులో జిల్లాను ఆదర్శంగా నిలవాలి

**-మహిళలకు జీవనోపాధి కల్పన ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం...**

**-మహిళాశక్తిలో మన జిల్లా బ్రాండ్ క్రియేట్ చేయాలి...**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

మహిళా శక్తి అద్భుతమైన కార్యక్రయం అని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఇష్టపడి పనిచేస్తే చేపట్టిన ప్రతి పని విజయవంతం అవు తుందని తద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగు తుందని తెలిపారు. ఎంచుకున్న వ్యాపార రంగాలపై గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా శక్తి పథ కానికి ఆసక్తి అనుభవవం, చేయాలన్న సంకల్పం ఉన్న లబ్ది దారులను ఎంపిక ఆగస్టు 1వ తేది వరకు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలి పారు. జిల్లా కేంద్రంలో విజయ పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. తృణ ధాన్యాల తయారును కూడా ప్రాంభించడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నరేష్, అదనపు డిఆర్డిఓ గోవింద రావు, డిపి ఎంలు, ఏపీఎంలు, సిసిలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండాదు మంజుల, కార్యదర్శి స్వరూప, మండల గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఇన్స్పైర్ గోడపత్రికలను విడుదల చేసిన వరంగల్ కలెక్టర్

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 24, ప్రభాతవార్త :*

2024-25 ఇన్స్పైర్ మానాక్ అవార్డుల నామినేషన్ ప్రక్రియ గురించి విద్యార్థులలో, ఉపాధ్యాయులలో ప్రేరణ కల్పించడానికి ఉద్దేశించబడిన ఇన్స్పైర్ మనాక్ పోస్టర్ను బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద విడుదల చేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగిన ఈ కార్యక్రమానికి విద్యాధికారి శ్రీమతి వాసంతి మరియు జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మరియు ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు. విద్యార్థుల ఆవిష్కరణలను పెంపొందించడానికి వారు సమర్పించినటువంటి ఇన్నో వేటివ్ ఐడియాలకు ప్రభుత్వమే పదివేల రూపాయలు అందించి వారి ఆవిష్కరణలకు రూపం ఇవ్వడానికి దోహదపడే ఇన్స్పైర్ అవార్డులను ఉపయోగించుకోవాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ గారు గుర్తు చేస్తూ జిలీల్లలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగానికి సంబంధించిన అన్ని పాఠశాలల నుండి ఐదేసి విద్యార్థుల చోప్పున ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లు సమర్పించేలాగాచర్యలు తీసుకోవాలని డిఈఓకు సూచించారు.



ఈ సందర్భంగా వంరగల్ జిల్లా తెలంగాణ రాష్టంలో ప్రతి సారి అత్యధిక నామినేషన్లు సమర్పించే జిల్లాల్లో ఒకటిగా నిలుస్తూ ఉంటుందని డిఇఓ వాసంతి కలెక్టర్‌కు వివరించారు. డిఇఓ ఆదేశాలతో ఈ విద్యాసంవత్సరం కూడా నామినేషనన సంఖ్యను అధికంగా ఉంచడానికి మండల వారీగా కమిటీలను వేసి పాఠశాలకు కావలసిన మేధో సహాయం, సాంకేతిక అవగాహనను కల్పిస్తున్నట్లుగా సైన్సు అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ టీం సభ్యులు కృష్ణ, వాసు, శ్రవణ్ పాల్గొన్నారు.

# ఇంటింటి జర సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

*గణపురం, జూలై 24, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జ్వర సర్వే ప్రక్రియపై ప్రతిరోజు తనకు నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి ఎలాంటి వ్యాధులతో బాధపడే వైద్య సేవలకు వస్తున్నారని, వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నిరంతరాయ వర్షాలు వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జ్వర సర్వే ముమ్మరంగా చేయాలని అన్నారు. జ్వర సర్వే వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. పాము వంటి విష జంతువుల వ్యాక్సిన్, అత్యవసర మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జ్వరాలు ప్రబలే గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల క్యాంపులు నిర్వహించి వైద్య సేవల క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య క్యాంపులు నిర్వహణపై ప్రజలకు సమాచారం తెలిసేలా ముందస్తుగా ఆయా గ్రామల్లో టాం... టాం..ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆసుపత్రుల పరిసరాలు పరి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్పోరేట్ ఆసుపత్రుల సమన్వయంతో జిల్లాలో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఉప వైద్యాధికారి డా. కొమురయ్య, డా. చిరంజీవి, ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరే, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇనోవేషన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఆవిష్కరణలు పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తక్కువ ఖర్చుతో ఎక్కువ పనితీరు కనబరిచేవి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలన ప్రభుత్వం వినియోగించుకుంటుదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసీ) గ్రామీణ ఆవిష్కరణలను ప్రోత్స హించేందుకు, రాష్ట్రమంతటా గ్రామీణ స్థాయి నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా ఆవిష్కణల సంస్కృతిని పెంపొందించి, ఆవిష్క ర్తలను వెలికితీసి, ప్రోత్సా హం కల్పించే విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. మనం రోజు చేసే కార్యకలాపాలకు సంబంధించి పరిష్కరించేందుకు ఈ ఆవిష్కరణలు దోహదపడతాయని అన్నారు. మీ ఆవిష్కరణ వివరాలు 91006 78543 నంబర్‌కు వాట్సప్ చేయాలని, ఇతర వివరాలకు జిల్లా ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జి జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ పోస్టర్ అవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ గోవిందరావు, డిపిఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల, జిల్లా గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమీనరేట్లో పలువురు పోలీసులు బదిలీ

*వరంగల్ క్రైమ్, జులై 24, ప్రభాతవార్త :*



వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నలుగురు కానిస్టేబు ళ్లతో పాటు 40 మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 13 మంది ఎ.ఎస్.ఐ.లను కౌన్సిలింగ్ పద్ద తిలో వారు ఎంపిక చేసుకున్న పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీలు పదోన్నతలు పార దర్శకంగా జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు.

# చెరువులకు జీవకళ... పంటలకు జీవం

*పరకాల- ప్రభాతవార్త:*



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కుండ పోతగా వర్షాలు కారుస్తున్నాయి. పరకాల పెద్ద చెరువు, దామెరచెరువు నిండి నిండు కుండలా తొణికిసలాడుతూ అలుగు పోస్తున్నాయి. వర్షాలు ఆలస్యంగా కురిసిన ప్పటికి మెట్టపంటలకు వరి పంటలకు జీవం పోసినట్లు అయిింది. మండలంలో సాగు చేసిన వరి, పత్తి, మొక్క జొన్న పంటలు జీవం పోసుకొని కళకళలాడుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో వరణుడు ముఖం చాటేయడంతో కొంత మేర వర్షాలు పడినప్పటికి కురువవలసిన వర్షాలు కురియక పోవడంతో చెరువుల్లోకి చుక్క నీరు చేరక పోవడం వల్ల ఈ సంవత్సరం నీటి కరువు తప్పదానుకున్న సమయంలో వర్షాలు పడడం వల్ల కొద్ది రోజులుగా కురు స్తున్న వర్షా లకు సాగు చేసిన రైతుల ముఖాల్లో ఆనందం కలి గిస్తుంది. వర్షాల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఈనెల 26న ఛలో అసెంబ్లీని జయప్రదం చేయండి

-రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్

నర్సంపేట, జులై 24,ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి 26న ఛలో అసెంబ్లీ జయప్రదం చేయాలని నర్సంపేటలో వంగాల రాజలింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథిలుగా ఏఐడియుసి అనుబంధ తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు రమేష్ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బూరగొని సారయ్య, విశ్వబ్రహ్మణ సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షులు కసువోజ్వుల బ్రహ్మచారి హాజరైనారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి గన్నారపు రమేష్ మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరంతరం భవన నిర్మాణ కార్మికులు శ్రమిస్తూ అందమైన భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు జీవితాల్లో వెలుగు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న క్లైములను చెల్లించాలని,పెండింగ్లో ఉన్న కార్మికుల రిజిస్ట్రేషన్ను పూర్తి చేసి కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని కార్మికులకు తంబు ఇంప్రెషన్ను తొలగించి పాత పద్ధతిలో క్లైముల ఆన్లైన్ను కొనసాగించాలని ఆయన కోరారు.ఈ ధర్నాలో వరంగల్ జిల్లా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోవర్ధన్ మియాపురం అధ్యక్షులు ఎండి యాకూబ్, విశ్వకర్మ సంఘం జిల్లా కన్వీనర్ పొనుగోటి రవీంద్రచారి, నర్సంపేట పట్టణ సంఘం నాయకులు అలుగోజు వెంకట నారాయణ, గుటోజు నరసింహచారి, కురిమిళ్ల రాజు, గుటోజు కృష్ణమూర్తి, కోడాటి మోహన్, రాపాక రవీంద్రచారి, మేడం నగేష్, తాళ్లపల్లి రవి, సంగెపు రమేష్, చీరాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలం ఫౌండేషన్ బాధ్యులు అన్నారు.మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు పల్లె దావఖాన కిటికీల అద్దాలను ధ్వంసం చేయడంపై కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి బాషమియా, పరికి మధుకర్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంలో ప్రతి పౌరుని బాధ్యత ఉండాలని,ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని వారు అన్నారు.గ్రామంలో ఆకతాయిలు ఎక్కువయ్యారని అన్నారు.ఉప్పరపల్లి గ్రామంపై పోలీస్ నిఘా మరింత ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యాయులు పోగుల అశోక్, గుల్లపల్లి స్వామి, కుక్కల రాజు, రెడ్డబోయిన ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎల్పిఒ

మల్లారెడ్డి, జులై 24, ప్రభాతవార్త

మండలంలోని కొండంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల కేశరాంపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డిఎల్పిఒ వీరభద్రయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 నెలలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని వారికి కేంద్రాలలో పౌష్టికాహారం మరియు ఆటపాటలతో ఉత్సాహభరితమైన విద్యాబోధన చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సరిత మరియు అంగన్వాడి టీచర్లు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సాదు నర్సింగరావు

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త



కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు.చెన్నారావుపేట మండల కేంద్రంలో మాలమహానాడు ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉందన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 48లక్షల 21వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికి ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు మినహాయిస్తే తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధకరమని అన్నారు.బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం ములుగు గిరిజన యూనివర్శిటీకి అదనపు నిధులు,బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన ఊసే లేదన్నారు.బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని వాడలేదని మిత్రపక్ష రాష్ట్రాలైన బీహార్, ఆంధ్రప్రదేశ్కు భారీగా నిధులిచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మరిచారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బతీసిందని అన్నారు.అయినా బిజెపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని చెప్పాలని అన్నారు.తెలంగాణ ప్రజలు బిజెపికి 8సీట్లు ఇస్తే కేంద్రం తెలంగాణకు మాత్రం ఒరగబెట్టింది ఏమీ లేదని అన్నారు.ఇది ముమ్మాటికి కక్షపూరిత అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు ఆకోద నర్సింగం, ఈద విజయేందర్, భిక్కి కుమారస్వామి, కోడి కృష్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా పాఠశాల...పట్టించుకోని అధికారులు

చెన్నారావుపేట, జులై 24, ప్రభాతవార్త



చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్వానంగా మారిన అధికారులు పట్టించుకోవడం లేదని ఏఐఎఫ్డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు.స్థానిక మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాల ఆవరణ వర్షపు నీరు చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో ఉండడంతో విస్మయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని,అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విద్యా విధానాన్ని కాపాడాలని అన్నారు.చినుకు పడితే బురదతో నిండి పోతున్నాయని విద్యార్థులు నడవలేని పరిస్థితి ఏర్పడుతున్నది అని అన్నారు.విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం ప్లే గ్రౌండ్ లేకుండా పోతున్నది.స్కూల్లో చదువుకునే విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.తక్షణమే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాలను అభివృద్ధి పరచాలని అన్నారు.

# తపాలశాఖ సేవలను వినియోగించుకోవాలి

రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :

తపాలశాఖ ద్వారా అందించబడే వివిధ రకాల స్కీములను ప్రజలు వినియోగించుకోవాలని జనగామ ఈస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రవి కోరారు. బుధవారం మండలంలోని మండేలగూడెం గ్రామంలో స్థానిక బ్రాంచ్ పోస్టుమాస్టర్ డి.నవానట్ అధ్యక్షతన నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం యందు మాట్లాడుతూ మహిళలకు చిన్నపిల్లలకు అన్నివర్గాల పౌరులకు తపాల శాఖ ద్వారా అందించబడే పొదుపు పథకాలు, బీమా పథకాలు, ఐపీపీబీ బ్యాంకింగ్ ద్వారా అందించబడే అన్నిసేవలను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియా పోస్టుపేమెంట్ మేనేజర్ జైలసింగ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓవర్సీర్ చీమలపాటి భాస్కర్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

నెక్కొండ, జులై 24, ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వరంగల్ సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 74 పెట్టినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, వరంగల్ తెలిపారు. కెపాసిటర్ బ్యాంకులు 3 పెట్టనున్నట్లు వివరించారు. వోల్టేజ్లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్ లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు. సబ్ స్టేషన్లలో 1 ఎం.వి.ఏఆర్, 2 ఎంవిఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని అలాగే 11 కేవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్ అమర్చడం వలన పవర్ ఫ్యాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు పారిశ్రామిక ఫీడర్లకు వోల్టేజ్ వలన మోటర్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిరట్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రియాక్టివ్ పవర్ క్యాంపన్సెషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని, పరికరాల మన్నిక కూడా చాలా కాలం పెరుగుతుందని అన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీటి వలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటర్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని అన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

చిట్యాల, జులై 24, ప్రభాతవార్త



బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల బుర్ర శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కేకును పిఎసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డితో కలిసి మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ కట్ చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ మాట్లాడుతూ...కల్వకుంట్ల తారక రామారావు గత పదేళ్ల కాలంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో మరేన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, జిల్లా, మండల నాయకులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, అల్లం రవీందర్, మాసు రమేష్, భైరం భద్రయ్య, పిట్ట సురేష్ బాబు, పాండ్రాల వీరాస్వామి, పెరుమాండ్ల రవీందర్, కోడెల రాజమల్లు, జెట్టి కుమార్, అశోక్ రెడ్డి, మహేందర్, నాగరాజు, తిరుపతి, శివాజీ, రవి, రాజు, సుమన్, తిరుపతి, నరేష్, నందకుమార్, రాజేందర్, మొలుగూరి రాకేష్, దాసారపు సృజన్, అరపల్లి సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ సేవలు పలువురికి ఆదర్శం

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



రాయల చంద్రశేఖర్ సేవలు పలువురికి ఆదర్శ నీయమని సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నెల 28న ఖమ్మం సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ కార్యాలయంలో చంద్రశేఖర్ సంతాప సభకు విప్లవాభిమానులంతా హాజరై విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబందించిన వాల్పోస్టర్ను వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సంపేట, జులై 24, ప్రభాతవార్త



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పలు గ్రామాల ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని రోగాల బారిన పడకుండా ఉండాలని పల్లె దావఖాన వైద్యాధికారి ప్రవన్ అన్నారు. బాంజిపేట పిహెచ్‌సి పరిధిలో బుధవారం బాంజిపేట గ్రామంలో కళాకారుల చేత పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రవన్ మాట్లాడుతూ ప్రస్తుతం నిత్యం వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ ఉండి ఈగలు దోమలు ఉధృతం అవుతుండటం వల్ల దోమలు కుట్టడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన అధికారులు

కాటారం, జులై 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో గల జక్కు నరసింహులు కాలనీ నుండి మెయిన్ రోడ్డు డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని కాటారం గ్రామపంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ ఆధ్వర్యంలో సిబ్బందితో తొలగింపజేశారు. డ్రైనేజీలలో చెత్తాచెదారాన్ని వేయడం మూలంగా అంత ఒకేసారి నీరు నిలిచి డ్రైనేజీలలో పారుకపోకుండా ఇండ్లలోకి వరదనీరు చేరింది. దీంతో అప్రమత్తమైన అధికారులు వెంటనే జేసిబి సహాయంతో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని డ్రైనేజీలలో పూర్తిగా తొలగింప చేస్తున్నారు. అదేవిధంగా ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో అద్దూరి బాబు, ఎంపీఓ ఉపేంద్రయ్యలు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మల్హర్‌రావు, జులై 24, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ సెంటర్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరీ హరీష్, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుల అన్నమనేని మధుసూదన్ రావు, దేవరనేని రాజేశ్వర రావు, కామ బాపు, బూడిద సతీష్, మేనం రాకేష్, కొరవెన సురేష్, చిగురు శేఖర్, శ్రీధర్, నిఖిల్, సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతు రుణమాఫీపై బ్యాంకులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

రఘునాథపల్లి, జూలై 24 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడత లక్షలోపు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా బుధవారం జనగామ ఆర్డీవో కొమురెల్లి మండలకేంద్రంలోని ఎస్‌బిఐ, ఏపీజీవీబీ బ్యాంకులను సందర్శించి రైతురుణమాఫీ అమలు ఏవిధంగా చేస్తున్నారు అనే దానిపై సంబంధిత బ్యాంకు అధికారులను వివరాలు అడిగి సంబంధిత రైతు రుణమాఫీ పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా రైతు బ్యాంకు లోన్ ద్వారా గతంలో క్రాఫ్‌లోన్ పొందిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ వల్ల బ్యాంకు అధికారులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా లేక బ్యాంకర్లు రైతులకు సహకరిస్తున్నారా లేదా అనే దానిపై బ్యాంక్‌కు వచ్చిన రైతులతో ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న రైతు రుణమాఫీపై రైతులు అధికారులతో మాట్లాడుతూ సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పురం యుగంధర్, ఏఈవోలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నా

### -మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత

పరకాల, జులై 24, ప్రభాతవార్త



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఇచ్చింది గుండు సున్నా అని మాజీ ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు కోడలు నిర్మాలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అన్నారు. రూ.48 లక్షల ఇరవై ఒక్క వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఊసే లేదు అసలు మొత్తం బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్థావన లేకపోవడం బాదాకరమని వాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో హామీలను అమలుపర్చలేదన్నారు. తెలంగాణ హామీలెక్కడ అంటూ ధ్వజమెత్తారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధుల ప్రస్తావన లేదని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. ఏపీకి నిధుల వరద కురిపించి తెలంగాణ ముఖాన బురద కొట్టారన్నారు. ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్న చూపు చూడటం బాదాకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతి సారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి బాధ లేదు. సంతోషమే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు బీహార్‌కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్నచూపు చూడడం నిజంగా బాదాకరమని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో 8 స్థానాలను బిజెపి జాతీయ పార్టీని గెలిపిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. 8మంది ఎంపిలను ఇచ్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణకు గుండుసున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ది చెప్తారన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పరకాల, జులై 24, ప్రభాతవార్త



పరకాల బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు దుంపేటి నాగరాజు ఆధ్వర్యంలో బస్టాండు చౌరస్తాలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటిఆర్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, మరెన్నో ఉన్నతమైన స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా ఐటి రంగానికి ప్రత్యేక గుర్తింపు రావడానికి కారణం కేటిఆర్ అని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడానికి కేటిఆర్ కృషి అని గుర్తు చేశారు. ఇలా వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ప్రతి తెలంగాణ బిడ్డ కేటిఆర్ వెంటనే ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దామెర మొగిళి, చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, శనిగరపు రజినీ నవీన్, గొర్రె ప్రవంతి రాజు, పిఎసిఎస్ చైర్మన్లు నల్లెల్ల లింగమూర్తి, గుండెబోయిన నాగయ్య, జలాలుద్దీన్ పంచగిరి సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మోడి మొండి చేయి

### -వైద్య విద్య వ్యవసాయ రంగానికి దక్కని ప్రాధాన్యత

### -బడా పారిశ్రామిక పెద్దలకు పెద్దపీట

### -బహుజనులకు కార్మికులకు తీవ్ర అన్యాయం

### -బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమిడి అంజన్‌రావు

ప్రభాతవార్త- బాలసముద్రం:



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మోడి ప్రభుత్వం మోడి మొండి చేయి చూపించిందని విద్య వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత దక్కలేదని బడా పారిశ్రామిక పెద్దలకు పెద్దపీట వేశారని బహుజనులకు కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని దీనిపై తెలంగాణ బిజెపి ఎంపిలు నోరు విప్పాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమిడి అంజన్‌రావు డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ దేశంలో 70 శాతం పైగా ఉన్న వ్యవసాయ రంగానికి విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వలేదని బడా పారిశ్రామిక రంగాల పెద్దలైన ఆదాని అంబానీ లాంటి బడా వ్యాపారవేత్తలకు పెద్దపీట వేస్తూ కార్మికులకు చిన్న తరహా పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేశారని అంజన్‌రావు అన్నారు. రక్షణ రంగానికి ఇచ్చినంత ప్రాధాన్యత పేద బడుగు బలహీన వర్గాలకు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.

## ప్రజాపాలనలో తప్పిదాలను సరిచేసుకోవచ్చు

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాల కొరకు ఇంత క్రితమే దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవడానికి హనుమకొండ కలెక్టరేట్లో సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో మాట్లాడుతూ ఎవరైనా దరఖాస్తుదారులు సరిచేసుకోవడానికి వస్తే వెంటనే వారి దరఖాస్తులను పరిశీలించి సరిచేయవలసిందిగా ఆదేశించారు. గ్యాస్ సిలిండర్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు గ్యాస్, పాస్‌బుక్కు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకువచ్చి సరి చేసుకువచ్చని అలాగే గృహ జ్యోతి పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న వారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు తీసుకొచ్చుకొని సరి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక విప్లవమే అన్ని విప్లవాలకు పునాది

### ద్రవిడ కళగంనేత కుమరేసన్

హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:

శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినప్పటికి నేటికి కొనసాగుతున్న సకల అసమానతల నిర్మూలన కోసం పోరాటం చేసి ప్రజల మధ్యనున్న అసమానతల తొలగింపు కోసం నిరంతరం అధ్యాయనం చేసి పోరాటం చేయడమే నాస్తికత్వమని ద్రవిడ కళగం నేత కుమరేషన్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం వడ్డేపల్లిలో పిఆర్‌రెడ్డి భవన్‌లో బానాస జాతీయ కమిటీ సభ్యుడు జె.రవి ఉప్పలేటి నరేష్‌ల అధ్యక్షతన జరిగిన భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో సామాజిక విప్లవాలకు రాజ్యాంగ సవరణలకు కారణమైన పెరియార్ ఉద్యమ భావజాలాన్ని 1970 నుండే ప్రచారం చేసి ప్రజలను చైతన్యం చేయడంలో తన జీవితాన్నే త్యాగం చేసిన భారత నాస్తిక సమాజం వ్యవస్థాపకులు డాక్టర్ జయగోపాల్ చాలా గొప్పవారని, ఆయన ఆశయాలను, పెరియార్ ఆశయాలను కొనసాగించి ప్రజల్లోనున్న అసమానతలను తొలగించే పోరాటంలో తెలంగాణలో పోరాటం చేస్తున్న బానాస నాయకులందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మచ్చ దేవేందర్ భరత్ బచావో జిల్లా అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, బానాస నాయకులు జ్యోతికుమార్, చార్వాక, శ్యామల రామచంద భరత్, గుమ్మడిరాజుల సాంబయ్య, పెండ్యాల సుమన్, వేదాంత మౌర్య, సంతోష్, స్వప్న, అవోక్, గుత్తికొండ చక్రధర్, రాధండి దేవేందర్, సునీత, విద్యార్థి నాయకులు ఆజాద్, శ్రావణ్, న్యాయవాదులు ఎగ్గడి సుందర్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:




ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆర్టీసి వరంగల్ రీజియన్ పరిధిలో నిర్వహించే ప్రమాదరహిత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు డ్రైవర్ వాహనాన్ని జాగ్రత్తగా నడపాలని, ప్రయాణికుల అందరి జీవితం బస్సు డ్రైవర్ చేతిలో ఉంటుందని కాబట్టి బస్సు డ్రైవర్ బాధ్యతగా బస్సు నడపాలని అన్నారు. రోడ్డుమీద గుంతలు, ఇతర వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా నడపాలని సూచించారు. డీటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో మన దేశం ప్యాటల్ యాక్సిడెంట్లలో ప్రథమ స్థానంలో ఉందని కాబట్టి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ ని పాటించాలని, హెల్మెంట్లు, సీట్ బెల్టులు ధరించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ అవాయిడ్ చేయాలని సరైన విశ్రాంతి తర్వాతనే డ్యూటీకి హాజరుకావాలని డ్యూటీలో ప్రతిపక్షంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్ శ్రీనివాస్, ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, సూపర్వైజర్లు డ్రైవర్లు, కండక్టర్లు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు

**-హనుమకొండ పోలీస్ ట్రాఫిక్ సిఐ ఎంఎ సుకుర్**

ప్రభాతవార్త- బాలసముద్రం:




ఆర్టీసి డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని దానివల్ల యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. బుధవారం వరంగల్-2 డిపోలో 24-07-2024 నుండి 30-07-2024 వరకు జరిగే ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమం దీర్ఘకాళికంగా జరిగే ప్రక్రియ అని లైఫ్‌లాంగ్ యాక్సిడెంట్లు జగరకుండా ఉండాలని ఒకవేళ యాక్సిడెంట్లు జరిగితే ఆ కుటుంబం ఎంత నష్టపోతుందో ఆలోచించి బాధ్యతగా వాహనాలు నడపాలని అన్నారు. ఎక్కువగా ట్రాఫిక్ వైలేషన్ చేసేది ఆటో వాళ్లని కానీ వారిని గమనిస్తూ బస్సు నడపాలని అలాగే ఎవరైనా ప్రయాణికులు బస్సు ఆపితే వెంటనే ఆపకుండా కొద్ది దూరం వెళ్ళిన తర్వాత పూర్తిగా ఎడమ చేతి వైపు తిప్పుకొని ఆపాలని రోడ్డు మీద ఆపితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ వర్షాకాలం ప్రమాదం ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున బస్సు వైపర్, బ్రేకులు సరిచూసుకోవాలని, వర్షం పడేటప్పుడు హెడ్ లైట్స్ వేయాలని స్పీడ్‌ని కంట్రోల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి.జ్యోత్స్న, అసిస్టెంట్ మేనేజర్(మెకానికల్) అమల, ఆఫీస్ సూపరిండెంట్ సురేష్‌తో పాటు డిఎం ఆఫీస్ సిబ్బంది, సూపర్వైజర్లు, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, దోమల వ్యాప్తి చెందకుండా నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని నర్సాపురం వైద్యుడు డా.సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండ లపరిధిలో మహదేవపురం గ్రామాన్ని ఆయన సందర్శించి జ్వరపీడితులను ఆయన పరామర్శించి వైద్య చికిత్సలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి దోమల వ్యాప్తి నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆశావర్కర్‌కు, సిబ్బందికి అవగాహన కల్పించారు. పోషణ లోపం లేకుండా పిల్లలకు పోషకాహారాన్ని అందించాలని, అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా స్థానిక ఆశావర్కర్, ఏఎన్ఎంను లేదా పీహెచ్‌సీను సందర్శించి వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణపై మరోసారి మోడి వివక్ష

**-బిజెపి ఎంపిలు తెలంగాణ ప్రజలకు సమాదానం చెప్పాలి**

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపి ప్రధానమంత్రి నరేంద్రమోడి మరోసారి తెలంగాణ పట్ల వివక్షతను విద్వేషాన్ని ప్రదర్శించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపడంపై సిపిఐ ఆధ్వర్యంలో హన్మకొండ కాళోజీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్గం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్రమోడి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. గత పదేళ్ళుగా రాష్ట్రానికి ప్రతి బ్జెట్‌లో అన్యాయం చేస్తూనే వచ్చారని అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన మోడి తెలంగాణ అభివృద్ధిని కూడా మొదటి నుండి అడ్డుకుంటూ వస్తున్నాడని దుయ్యబట్టారు. గత పార్లమెంట్ ఎన్నికలలో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన మోడి తన కుర్చీ నిలుపుకోవడం కోసం ఏపీ, బీహార్ సీఎంలకు భయపడి ఆ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని, మోడి దేశానికి ప్రధామంత్రా బీహార్, ఏపీ రాష్ట్రాలకా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులైన బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ప్రజలకు సమాదానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్. అశోక్, స్టాలిన్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, జక్కు రాజుగౌడ్, నిమ్మల మనోహర్, శంకర్‌నాయక్, రమేష్, దేవా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై సందేహాల నివృత్తిపై కలెక్టరేట్ సహాయ కేంద్రం

**-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకాన్ని ఈ నెల 18న ప్రారంభించడం జరిగింది. మొదటగా ఒక లక్ష రూపాయల లోపు ఉన్న వారికి మాఫీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రుణమాఫీ పథకంపై లబ్ధిదారులకు ఎలాంటి సందేహాలు వచ్చినా వాటిని పరిష్కరించే దిశలో భాగంగా ప్రభుత ప్రతి జిల్లా కేంద్రంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించిన మేరకు హనుమకొండ జిల్లాలో ఈ నెల 19వ తారీఖున జిల్లా కలెక్టర్ ఆదేశంతో కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి సహాయ కేంద్రంలో రుణమాఫీ పథకంపై సందేహాలున్న రైతులను సంప్రదించి నివృత్తి చేసుకొనుటకు ఈ మొబైల్ నెంబర్ 94994283284 ఫోన్ చేయవచ్చు లేదా నేరుగా సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చు అని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో వచ్చిన విజ్ఞాపనలను లేద ఫోన్ కాల్‌లకు వెంటనే తగిన సమాచారము లబ్దిదారులకు అందజేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి రవీందర్‌సింగ్, సహాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జనగామ టౌన్, జూలై 24 (ప్రభాతవార్త :



జనగామ జిల్లా వ్యాప్తంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఆయా మండల పార్టీ కార్యాలయాల్లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లాకేంద్రంలోని యశ్వంతాపూర్‌లో కేటీఆర్ జన్మదినం సందర్భంగా పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో..:**

మాజీ మంత్రి కేటీఆర్‌జన్మదినం సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంసీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, బానాజీపేట మాజీసర్పంచ్ గైని శ్రీనివాసు, మండల సీనియర్‌నాయకులు గూడ కిరణ్, శివరాత్రి రాజు, దుబ్బాక హరీష్, యాకయ్య, సురేష్, రఘు,రాజు, బాలరాజు, శ్రీను, రోహిత్ పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**

బచ్చన్నపేటలో పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్, నాయకులు సిద్దిరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో..:**

మాజీ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి బాణాసంచా పేల్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎండి.సర్వర్‌ఖాన్, పాము శ్రీను, గణేష్, నాగేశ్వర్, వెంకట్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బాబా ఆలయానికి మైక్ సెట్ అందజేసి విశ్రాంత ఉపాధ్యాయురాలు

ఏటూర్‌నాగారం, జూలై 24, ప్రభాతవార్త:

స్థానిక సాయిబాబా ఆలయానికి విశ్రాంత ఉపాధ్యాయురాలు పానుగంటి వరలక్ష్మీ బుధవారం రూ.. 25 వేల విలువైన మైక్ సెట్‌ను ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు వరలక్ష్మీ మాట్లాడుతూ తాను విధులు నిర్వహించిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలనే దృక్పథంతో ఇటీవల ఎస్ఎస్‌సి ఫలితాలలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మొదటి మూడు ర్యాలకు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి అందించానని, ఇదే పాఠశాలలో చదువుతున్న బొమ్మ రాజు శివాజీ ఇటీలే అంతర్జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించానని, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు బ్యాండ్ మేళం సెట్ అందించానని, మునుముందు కూడా తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయిని మహేష్, చందు, నూతి రమేష్, ముంద్రాతి రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

